జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

NEWS IS RIGHT

https://prajapalana.com/epaper.php

సంపుటి 16 సంచిక 13 విశాఖపట్నం మంగళవారం 05 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00

కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.


లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



# ముందస్తు ముచ్చట లేదు..!

విజయవాడ, సెప్టెంబర్ 4,:ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు తొమ్మిది నెలలు టైమున్నా రాజకీయం మాత్రం రంజుగా సాగుతోంది. అధికార వైకాపా ఎన్నికల హామీలన్నీ దాదాపు నెరవేర్చి, అదే ఆత్మవిశ్వాసంతో సమరానికి సిద్ధమవుతోంది. తెలుగుదేశం అధ్యక్షుడు అడపా దడపా ఆంధ్రప్రదేశ్‌లో ప్రయాణిస్తూ క్యాడర్‌లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. లోకేష్ పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగుతోంది. పవన్ కల్యాణ్ వారాహి యాత్ర కూడా అభిమానుల నుంచి అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించి పార్టీలో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారు. దాదాపుగా పార్టీలన్నీ ఎన్నికల మూడ్‌లోకి వచ్చేశాయి. జమిలి ఎన్నికలపై కేంద్ర ప్రభుత్వం నియమించిన కమిటీ కూడా తొందరలోనే తన నివేదికను ఇచ్చేస్తుంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఆ బిల్లును ఆమోదిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఓ నాలుగు నెలల ముందే ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ ఎన్నికలు రాష్ట్రంలోని అన్ని పార్టీలకీ అత్యంత ప్రతిష్ఠాత్మకం. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి జీవన్మరణ సమస్య. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రాలేకపోతే, ఆ పార్టీని కబళించడానికి బీజేపీ సిద్ధంగా ఉంది. పురంధేశ్వరిని అధ్యక్షురాలిని చేయడం వెనుక వ్యూహం కూడా అదేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలుగుదేశం కనుక ఈ సారి ఓడిపోతే, మళ్లీ కోలుకోలేకపోవచ్చు. ఆ పార్టీ ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. ఆ పరిస్థితుల్లో ఆ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే సామాజిక వర్గానికి బీజేపీ తప్ప వేరే దారి ఉండదు. తెలుగుదేశం పూర్తిగా ఉనికిని కోల్పోవాలని కేవలం బీజేపీ మాత్రమే కాదు వైకాపా కూడా బలంగా కోరుకుంటోంది. దీనివల్ల రాష్ట్రస్థాయిలో ఓ బలమైన మీడియా అండ ఉన్న పార్టీ కనుమరుగు అవుతుంది. భాజపాలోకి తెలుగుదేశం నాయకులు వెళ్లినా, తెలుగుదేశం అనుకూల మీడియా కమలం పార్టీని ఏకపక్షంగా సపోర్ట్ చేయదు. ఆ మీడియాకు కూడా కొన్ని పరిమితులుంటాయి. దీనివల్ల అంతిమంగా తమకు లబ్ధి జరుగుతుందని జగన్ వర్గం భావిస్తోంది. జగన్‌తో పోరాడి రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి రావడానికి చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. జనసేన, బీజేపీ, కమ్యూనిస్టులు ఇలా అందరినీ ఒకే తాటిపైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. (మిగతా 2లో..)



## స్లీప్ మోడ్‌లోకి విక్రమ్ ల్యాండర్ : ఇస్రో ప్రకటన

బెంగళూరు : చంద్రయాన్ - 3 విక్రమ్ ల్యాండర్ స్లీప్ మోడ్‌లోకి వెళ్లినట్లు ఇస్రో సోమవారం ప్రకటించింది. సెప్టెంబర్ 22న తిరిగి యాక్టివేట్ అవుతుందని భావిస్తున్నట్లు తెలిపింది. చంద్రయాన్ 3లోని విక్రమ్ ల్యాండర్ మరో ఘనతను సాధించిన సంగతి తెలిసిందే. చంద్రుని ఉపరితలంపై నుండి 40సెం.మీ పైకి ఎగిరి.. 30-40సెం.మీ దూరంలో తిరిగి సాఫ్ట్ ల్యాండ్ అయినట్లు ఇస్రో వెల్లడించింది. విక్రమ్ ల్యాండర్ తన లక్ష్యాన్ని సాధించిందని, హాప్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపింది. దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇస్రో ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## 'తెలుగుదేశం పార్టీతో మాకు ఎలాంటి సంబంధం లేదు..

### ఆధారాలుంటే బయటపెట్టాలి' బీజేపీ కౌంటర్



విజయవాడ, సెప్టెంబర్ 4: ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతాపార్టీ పగ్గాలు దగ్గుబాటి పురంధేశ్వరికి అప్పగించిన అధిష్టానం ఎన్నో ఆశలు పెట్టుకుంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో పార్టీ పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడకపోవడం, ఓటింగ్ శాతం కూడా పెరగకపోవడంతో పూర్తి ప్రక్షాళన చేసింది. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఛరిష్మాను ఆయన కూతురు పురంధేశ్వరి ద్వారా తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు మొదలుపెట్టింది బీజేపీ అధిష్టానం. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై దూకుడుగా ముందుకెళ్తున్నారు పురంధేశ్వరి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులు, నిధుల విషయంలో ప్రభుత్వంపై అనేక ఆరోపణలు గుప్పిస్తున్నారు పురంధేశ్వరి. ఇక సర్పంచ్ ల సమస్యలను ప్రధానంగా తీసుకుని జనసేనతో కలిసి ఆందోళనలు కూడా నిర్వహించారు. కేంద్రం పంచాయతీల కోసం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించిందంటూ కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేసారు. ఇంకా ఒకడుగు ముందుకేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఏకంగా గవర్నర్ కు కూడా ఫిర్యాదు చేసారు. పంచాయతీల నిధులను మళ్లించడం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని కేంద్రం ఇచ్చిన నిధులను వెంటనే పంచాయతీలకు చెల్లించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. ఇలా ఒకదాని తర్వాత మరొక అంశంతో సర్కార్ పై తీవ్ర విమర్శలు చేస్తుండటం, తెలుగుదేశం పార్టీని ఒక్క మాట కూడా అనకపోవడంతో వైసీపీ కూడా ఎదురుదాడికి దిగింది. టీడీపీ-బీజేపీ ఒకటే అంటూ ప్రచారం ప్రారంభించింది. అయితే తెలుగుదేశం పార్టీతో మాకు ఎలాంటి సంబంధం లేదంటున్నారు భారతీయ జనతా పార్టీ నేతలు. తమపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఖండిస్తున్నారు బీజేపీ నేతలు.

## ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో విపక్ష కూటమికి సంబంధం లేదు: టీఎంసీ



కోల్‌కతా : తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ కుమారుడు, డీఎంకే మంత్రి ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలను తృణమూల్ కాంగ్రెస్ ఖండించింది. ఈ వ్యాఖ్యలతో విపక్ష ఇండియా కూటమికి సంబంధం లేదని స్పష్టం చేసింది. స్టాలిన్ వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, సామరస్యం అనేది మన సంస్కృతి..ఇతర మతాలను మనం గౌరవించాలని టీఎంసీ ప్రతినిధి కునాల్ ఘోష్ పేర్కొన్నారు. ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో విపక్ష కూటమికి ఎలాంటి సంబంధం లేదు..ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మనం ఖండించాలని ఘోష్ స్పష్టం చేశారు. సనాతన ధర్మం సమానత్వానికి, సామాజిక న్యాయానికి వ్యతిరేకమని, ఇది కరోనా, డెంగ్యూ, మలేరియా వంటిదని, అలాంటి సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని ఉదయనిధి స్టాలిన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు దుమారం రేపిన విషయం తెలిసిందే. మరోవైపు ఉదయనిధి వ్యాఖ్యలను బీజేపీ నేత, కర్నాటక మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై తోసిపుచ్చారు. స్టాలిన్ ఆలోచనాధరోణి దోమ అంతటి చిన్నదని, మలేరియా అంతటి మురికితో కూడుకున్నదని దుయ్యబట్టారు. ఉదయనిధి స్టాలిన్ ఓ హిట్లర్ అని మండిపడ్డారు. మరోవైపు ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలను కాంగ్రెస్ సమర్థించింది. సమానత్వాన్ని ప్రోత్సహించని, మనిషిని మనిషిగా గౌరవించని ఏ మతమైనా మతం కాదని కాంగ్రెస్ నేత ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యానించారు. సమాన హక్కులు ఇవ్వని ఏమతమైనా, మిమ్మల్ని మనిషిగా చూడని మతమేదైనా అది వ్యాధి వంటిదని అన్నారు. ఇక అన్ని ధర్మాలను సమభావంతో చూడటమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. ప్రతి రాజకీయ పార్టీకి దాని అభిప్రాయాలు వెల్లడించే స్వేచ్ఛ ఉందని, ప్రతి ఒక్కరి విశ్వాసాలను తాము గౌరవిస్తామని ఆయన పేర్కొన్నారు.

### ఉమ్మడి కర్నూలు జిల్లాలో..

# పోటెత్తిన వర్షం

## పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు



కర్నూలు, సెప్టెంబర్ 3, : పలుచోట్ల భారీ వర్షం కురిసింది. వర్షం దాటికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. వీటి మూలంగా పలుచోట్ల పంట పొలాలు నీట మునిగి భారీ నష్టం చోటు చేసుకుంది. ముఖ్యంగా నంద్యాల జిల్లాలోని చాగలమర్రిలో కురిసిన వర్షం వల్ల లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లింది. నందికొట్కూరులో కూడా భారీ వర్షం నమోదు చేసుకోవడంతో పంట, పొలాలు నీటిమనగాయి, ఇక్కడ కూడా పలు చోట్ల వాగులు, పొంగి పొర్లాయి. ఆదోనిలో జోరుగా వర్షం కురిసింది. వీటి మూలంగా రూ.30 లక్షలు విలువ చేసే పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఇక గాలి,వర్షం దాటికి పలు చోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. నమోదైన వర్షపాతం ఆదోని డివిజన్‌లో 168.4 మిమీ వర్షంపాతం నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు. గత రాత్రి నుంచి ఆదోని డివిజన్‌లో మొత్తం 168.4, సగటు 18.7 మిమీ వర్షపాతం ఆదివారం నమోదైంది. ఆదోని 94.8, పెద్దకడుబూరు 40.4, కౌతాళం 8.4 మిమీ, మంత్రాలయం 7.6, ఎమ్మిగనూరు 4.8, నందవరం 4.6, గోనెగండ్ల 3.6, కోసిగి 4.2 వర్షపాతం నమోదైనట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అవుకు మండలంలో కూడా బారి వర్షం కురిసింది.ఎర్రమల కొండల్లో కురిసిన భారీ వర్షం కారణంగా ఉప్పలపాడు హయత్ ఖాన్ చెరువు, కునుకుంట్ల దీక్షితులు చెరువుకు వరద నీరు చేరడంతో నిండుకుండలా తలపిస్తున్నాయి. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిధిలోవాగులు వంకలు పొంగి ప్రవహించాయి. కునుకుంట్ల, ఉప్పలపాడు చెరువులకు వరద నీరు వచ్చి చేరింది.దీంతో ఎత్తిపోత ద్వారా అవుకు రిజర్వాయర్ కు వరద నీరు చేరుతుంది. మొత్తంగా గత కొన్ని రోజులుగా ఉమ్మడి జిల్లాలో వర్షాలు లేకపోగా, ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. ఈ క్రమంలో వాతావరణంలో ఆకస్మికంగా వచ్చిన మార్పుల వల్ల వర్షాలు కురవడం ఒగింత ప్రజలకు ఊరటిచ్చిన వంట నష్టం మాత్రం తప్పులేదు

### భారీ వర్షాల కారణంగా..

## ఎస్ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా



కర్నూలు జిల్లా :భారీ వర్షం కారణంగా రాయలసీమ జోన్ పరిధిలోనీ కర్నూల్ ఏపిఎస్ పి 2 వ బెటాలియన్ లో సోమవారం(సెప్టెంబర్ 4 వ తేది) జరగాల్సిన ఎస్ఐ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా వేసినట్లు కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జోన్ పరిధిలో(. ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు జరగాల్సి ఉంది. కర్నూల్ పట్టణంలో భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ వెల్లడించారు.. వాయిదా పడ్డ దేహదారుఢ్య పరీక్షల్ని ఈనెల 21వ తేది. నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ దేహదారుఢ్య పరీక్షలకు రావలసిన ఎస్ఐ అభ్యర్థులు సెప్టెంబర్ 21 తేదీ న రావాల్సిందిగా డిఐజి సెంథిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

కొత్త రాజకీయ పార్టీ

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

ఆశయాల సాధన కొరకు త్వరలో ఏర్పాటు

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

ఆలోచించండి!
➤ 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పత్తి
BC 41%, SC 20%, ST 9%, OC 30%
➤ ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్
BC 27%, SC15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోరుకున్న కులరహిత సమాజం కొరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్దతు

SC ల మతస్వేచ్ఛకు మద్దతు :
ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలకు మద్దతిస్తే సభ్యులుగా చేరండి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా, MLC గా ఉండాలని సమర్థిస్తుంది

రిజర్వేషన్ సిస్టమ్ వలన బాధ పడుతున్న OC/FC లను ABCD లుగా విభజించాలి

ఆంధ్రప్రదేశ్ జనాభా లో 15% ఉన్న కాపులకు 15% రిజర్వేషన్స్ (రిప్రజేంటేషన్స్) ఇవ్వాలి

మండల్ కమీషన్ రిపోర్ట్స్ ను ఆచరించడం

సచార్ కమిటీ రికమెండేషన్స్ ఆచరించడం

సబ్ ప్లాన్ ఫండ్స్ సద్వినియోగం అయ్యేలా చెయ్యడం

కుల జనగణన జరిపించడం

వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి సమర్థిస్తూ బహుజన రాజ్యాధికార ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరుతున్నాం

https://membership.spendback.in/

ఈ ఆశయాలు సాధించడానికి 10 లక్షల సభ్యత్వంతో కొత్త పొలిటికల్ పార్టీ పెడుతున్నాం

రూ.10/- తో సభ్యులుగా చేరి మద్దతు ఇవ్వండి

బహుజన రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరికి ఆహ్వానం

డా. కటికల శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ చైర్మన్

Contact No. 7660027683 ,9160722537

# మీ సమస్య ఏదైనా ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయండి: స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ



మచిలీపట్నం టౌన్ సెప్టెంబర్ 04 ప్రజాపాలన :ప్రజలు ఎదుర్కునే సమస్యకు పరిష్కారం కోసం పోలీసులను ఆశ్రయిస్తారు. న్యాయం జరుగుతుందని నమ్మకంతో వచ్చిన ప్రజలకు పరిష్కారం చూపడం మన బాధ్యత అని, అలాంటి నమ్మకంతో ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు చట్టపరంగా న్యాయం అందించడానికి కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జాషువా అన్నారు. ఈరోజు జిల్లా నలుమూలల నుండి ప్రజలు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి మీ సమస్యలు చట్టపరిధిలో నిర్ణీత సమయంలోపల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈరోజు స్పందన కార్యక్రమానికి మొత్తం 50 ఫిర్యాదులు రాగా అందులో కొన్ని. మచిలీపట్నం సుకర్లాబాద్ నుండి సరిత అనే వివాహిత వచ్చి తనకు 2021 లో పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని, పెళ్లి సమయంలో అడిగినంత కట్న కానుకలు ఇవ్వడం జరిగిందని అయితే మరింత అదనపు కట్నం కోసం అత్తమామలు వేధిస్తున్నారని, అదనపు కట్నం కోసం రెండు నెలల గర్భవతిగా ఉన్న నన్ను పుట్టింటికి పంపివేసారని, అప్పటినుండి ఎన్నిసార్లు పెద్ద మనుషుల్లో రాజీ చేసిన వారి ప్రవర్తన మారలేదని తెలుపుతూ, ఆడపిల్లకు జన్మనివ్వగా ఆడపిల్ల పుట్టిందనే నెపంతో ఆత్మహత్య చేసుకొని చనిపోమని ప్రేరేపిస్తున్నారని, వారి నుండి ప్రాణహాని ఉంది కావున రక్షణ కల్పించి న్యాయం చేయమని ఫిర్యాదు మచిలీపట్నం నుండి శివ వెంకట్ అనే అతను వచ్చి తనతో పాటు కలిసి చదివిన ఒక స్నేహితుడు కాకినాడలో ఉద్యోగం ఉందని చెప్పి నమ్మబలికి ట్రైనింగ్ అంటూ ఆన్లైన్లో పరీక్ష అంటూ నకిలీ ఎగ్జామ్స్ రాయించి ఈ జాబ్ రావాలంటే లక్ష రూపాయలు కట్టాలని చెప్పి మాయమాటలతో మా వద్ద నుండి లక్ష రూపాయలు తీసుకున్నాడని, జాబ్ గురించి నిలదీస్తే ప్రాసెస్ లో ఉంది వస్తుందని చెబుతూ, జాబ్ వద్దు డబ్బు ఇచ్చేయమని గట్టిగా నిలదీస్తే నేను ఇవ్వను ఏం చేస్తారో చేసుకోండి అని బెదిరిస్తున్నాడు న్యాయం చేయమని ఫిర్యాదు. తోట్లవల్లూరు నుండి నాజర్ అనే వృద్ధుడు వచ్చి తనకు ముగ్గురు కుమారుడు సంతానంగా ఉండగా వారు వయసు మళ్లీన మమ్మల్ని చూడకపోగా మేము నివాసం ఉ ఒటున్న ఇంటిని అమ్మి వేసి వారి వాటా తీసుకుపోయారని, మా యొక్క యోగక్షేమాలన్నీ చూడకపోగా మమ్మల్ని దూషిస్తున్నారని అంతేగాక కోడళ్ళు మా కొడుకులని మమ్మల్ని వేరు చేసేసారని కనుక మాయందు దయవుంచి న్యాయం చేయవలసిందిగా ఫిర్యాదులు స్వీకరించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు

# పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీకి నర్సాపురం నుండి డి.కె.వి ప్రకాష్



విజయవాడ 4 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి డి.కె.వి ప్రకాష్ ని నర్సాపురం పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, IRS-vrs ఉత్తర్వులు జారీచేశారు మరియు వీరు ఏలూరు పార్లమెంటు నియోజకవర్గానికి అబ్సర్వర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన డి.కె.వి ప్రకాష్ కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా డి.కె.వి ప్రకాష్ కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీ కి విశాఖపట్నం నుండి కొల్లాబత్తుల ప్రసాద రావు



విజయవాడ 4 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి కొల్లాబత్తుల ప్రసాద రావు ని విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గం పార్టీ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, IRS-vrs ఉత్తర్వులు జారీచేశారు మరియు వీరు అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గానికి అబ్సర్వర్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన కొల్లాబత్తుల ప్రసాద రావు కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్జర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కొల్లాబత్తుల ప్రసాద రావు కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలి

## జె.యన్.టి.యు.కె.కాకినాడ,కంట్రోలర్ఆఫ్ఎగ్జామినేషన్స్ డా.యన్.రామకృష్ణయ్య




చీరాల, సెప్టెంబర్ 04, ప్రజాపాలన : విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో విద్యనభ్యసించి, ఉన్నతస్థాయికి ఎదగాలని, జె.యన్.టి.యు.కె. కాకి నాడ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ యన్.రామకృష్ణయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అం డ్ టెక్నాలజీ, అటానమస్ హెదాలో బి.టెక్, డిప్లొమా మొదటి సంవత్సర విద్యార్థులకు, ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలో,ముఖ్య అతిధి గా డాక్టర్ రామకృష్ణయ్య హాజరయ్యారని, కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ యస్.లక్ష్మణరావు లు సంయు క్తంగా తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు కేటాయించిన సీట్లన్నీ భర్తీ అవ్వడం అభినందించదగిన విషయమని, విద్యార్థులు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొంటామని, ప్రతి ఏడాది మెరుగైన విద్యను అందించడానికి కృషిచేస్తామని, ఆధునాతనరీతిలో విద్యాబోధన అందజేస్తామ ని, మన దేశానికి భావి పౌరులను అందించటానికి, మా విద్యాసంస్థ ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భముగా కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్. మొయిద వేణుగోపాలరావు మాట్లాడుతూ, కళాశాల 2001లో బి.టెక్ 3 కోర్సులతో 180 సీట్లతో ప్రారంభమైనదని, నేడు 9 కోర్సులలో 1534 సీట్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు తమ బి.టెక్ చదువును అభ్యసించటానికి, సెయింట్ ఆన్స్ కళాశాలను ఎంచుకోవటం ఉత్తమమైనదని, ఎక్కువ మంది అధ్యాపకులు పి.హెచ్.డి విద్యార్హత కలిగి, అంకిత భావముతో పనిచేసే అధ్యాపకులని, సకల సౌకర్యాలతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు నిర్మిస్తామని స్పష్టం చేశారు. అన్ని విషయాలలో విద్యార్థులకు, మేనేజ్మెంట్, అధ్యాపకుల సహకా రం ఉంటుందన్నారు. విద్యార్థులు అహర్నిశలు శ్రమచేసి, మార్కెట్ డిమాండ్ కి అనుగుణంగా, తగు టెక్నాలజీలను అభ్యసించి, మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించారు. కళాశాలలో మొబైల్ రహిత, అంకిత భావముతో స్టడీ అవర్స్ను నిర్వహించే లేడిస్, జంట్స్ హాస్టల్స్ ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 52 బస్సులతో, పరిసర గ్రామాల నుండి, విద్యార్థులకు రవాణా సౌకర్యాలను ఏర్పా టు చేశారని, నమ్మకము, ధృడమైన విశ్వాసంతో విద్యను అభ్యసించి, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ,సెయింట్ ఆన్స్ కళాశాల, వారి తల్లి తండ్రులు గర్వించే విధంగా ఉన్నతస్థాయికి చేరుకోవాలని, విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాలలో బి.టెక్ కోర్సుతో పాటు, మైనర్ డిగ్రీ చేసే అవకాశం ఉందని, దానిని సద్వినియోగం చేసుకొని, ఆధునిక కోర్సులను చేసి, మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని ఆకాంక్షించా రు. కళాశాలకు సంబంధించిన నియమ, నిబంధనలను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల ప్రతిరోజు, కాలేజికు హాజరు కాని విద్యార్థులకు, ఫోన్ ద్వారా మెసేజిలను, విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేస్తున్నట్లు, ప్రతి 20మంది విద్యార్థులకు ఒక కౌన్సిలర్ను ఏర్పాటు చేసినట్లు, వారు ఆ విద్యార్థి హాజరు, వారి పురోభివృద్ధి పై శ్రద్ధ వహిస్తారని తెలిపారు. s మొదటి సంవత్సర ఇన్చార్జి యస్. అమర్నాథ్ కన్వీనర్గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో,అక్రిడిటేషన్స్ డైరెక్టర్ డాక్టర్. సి.సుబ్బారావు, అడ్మిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్.వి.రమణ మూర్తి,డిప్లమా ఇన్చార్జి డాక్టర్ కె.విజయభాస్కర రెడ్డి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్య లను పరిష్కారానికి కృషి చేయండి: ఎపిటిఎఫ్ ( 1938 )



గుంటూరు:- మున్సిపల్, కార్పొరేషన్ పరిధిలోని ఉపాధ్యాయ లకు వెంటనే జీతాల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలనీ గుంటూరు రూరల్ మండల విధ్యాదశాఖాధికారి శ్రీ వేంకటేశ్వర రావును గుంటూరు జిల్లా ఎపిటిఎఫ్ శాఖ కోరినట్లు అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు గోవింద వెలాంగణిరాజు, మేకల సుబ్బారావు లు తెలిపారు. గుంటూరు నందలి మండల రిసోర్స్ సెంటర్ నందు మండల విద్యాశాఖాధికారి శ్రీ వెంకటేశ్వర రావు ను కలిసి కార్పొరేషన్, మునిసిపల్ కు చెందిన సుమారు 400 మంది ఉపాధ్యాయులకు వెంటనే ఆగస్టు నెల జీతాలు చెల్లించుటకై చర్యలు చేపాట్టాలనీ కోరారు. ఉపాధ్యాయులు నెలసరి వాయిదాలు,వ్యక్తిగత బడ్జెట్లు ఉంటాయనీ,జీతాలు చెల్లింపులో ఆలస్యం తో ఉపాధ్యాయులు అప్పులు పాలవుతున్నారనీ,బ్యాంకు వాయిదాలుకు ఇచ్చిన చెక్కులు బౌన్స్ అగుటం వలన అధిక వడ్డీ భారం పడుతుందనీ తెలిపారు. జీతాలనుండి మినహాయింపులగు ఎల్ఐసి,హెూమ్ లోన్స్ వంటి వాటిని కూడ నెలల తరబడి , పెడింగులో ఉండుటం వలన ఆర్దిక ఇబ్బందులకు గురి అవుతునదనారనీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కట్టె బోయిన నరసింహ రావు అన్నారు అదేవిధంగా ఉపాద్యాయులు అప్లయ్ చేసుకున్న మెడికల్ బిల్లులు,ఆప్ పే బిల్లులు ను కూడ వెంటనే మంజూరు చేయాలనీ నగర ప్రదాన కార్యదర్శి జోజప్ప,జిల్లా కార్యదర్శి శ్రీ గణేష్ క్రిష్ట,భీమా,నజీర్, తదితరులు కోరారు.

# ముందస్తు ముచ్చట లేదు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ లోగా 118 కోట్ల 'వెల్లడిరచని ఆదాయం' వివరాలు చెప్పాలని ఆదాయ పన్ను శాఖ చంద్రబాబుకు నోటీసులు జారీ చేయడం, సైకిల్ పార్టీ వర్గాలకి మింగుడు పడని పరిణామం. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం అండ లేకపోతే చంద్రబాబు మరింత చిక్కుల్లో పడతారు. చంద్రబాబుకు ఐటీ నోటీసులపై ఆయన వర్గం మీడియా మౌనంగా ఉన్నా, జాతీయ మీడియా, సాక్షి, సోషల్ మీడియాలో వైకాపా అనుకూల, తెదేపా వ్యతిరేక గ్రూపులన్నీ ఓ రేంజ్లో రచ్చ చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో చంద్రబాబు దగ్గర ఉన్నది కేవలం ఒకే ఆప్షన్. తాను అధికారంలోకి వచ్చినా రాకపోయినా, వచ్చే సారి జగన్కు పాలనా పగ్గాలు అందకూడదు. అందుకే ఆంధ్రప్రదేశ్లో సగం అసెంబ్లీ స్థానాలను భాజపాకు పంచడానికి సిద్ధంగా ఉన్నారని సమాచారం. అదీ కుదరదంటే, తమ తండ్రీ కొడుకుల భవిష్యత్తుపై ఒకట్రెండు స్పష్టమైన హామీలు తీసుకుని తెదేపాను భాజపాలో విలీనం చేయడానికి కూడా సిద్ధపడుతున్నట్లు ఓ ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు వ్యాఖ్యానించారు. గతంలో తమ పార్టీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు భాజపాలో కలిసిపోయినా చంద్రబాబు పెద్దగా స్పందించలేదు. వాళ్లంతా ఇప్పటికీ ఆయనతో 'టచ్' ఉన్నారు. తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఏ ఆప్షన్నూ చంద్రబాబు వదులుకోరని ఆయనతో పరిచయమున్న వాళ్లు చెబుతుంటారు. చూద్దాం ఏ జరుగుతుందో..!

# టీచర్స్ డే సందర్భంగా వాలీబాల్ పోటీలు

**చిత్తూరు జిల్లా గంగాధర్ నియోజకవర్గం**




కార్వేటి నగరం (ప్రజాపాలన న్యూస్):కార్వేటి నగరం ఆర్ కె ఎస్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ముందస్తుగా ఆట పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమన్ని మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్, ఉపాధ్యాయులతో కలిసి వాలీబాల్ ఆటను ప్రారంభించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున విజేతలకు బహుమతి ప్రధానం చేస్తారని విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, అమర్నాథ్, ఉమా శంకర్, హేమచంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కె.పి అగ్రహారం బీసీ కాలనీలో పడకేసిన పారిశుధ్యం



చిత్తూరుజిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం(ప్రజాపాలన) కార్వేటినగరం మండలం కేపీ అగ్రహారం పంచాయతీ బీసీ కాలనీలో తాగునీటి ట్యాంక్ వద్ద పైపు లీకేజీ పైనున్న బురద నీరు తాగు నీటిలో కలుషితమై ఉన్న వైనం. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. కాంట్రాక్టు పనుల పై సర్పంచ్ కు ఉన్న శ్రద్ధ ప్రజలకు నిత్యం అందించే తాగునీటిపై అలసత్వం ఎందుకని సర్పంచ్ పై గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఇదే గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగిన ఈ సమస్యను అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరించడంపై మండల ఈవోపీఆర్డి ఆమ్యాంకు అలవాటై మెతకవైకరి వ్యవహరించడం వల్లనే సర్పంచ్ యదేచ్చగా. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఎంపీడీఓ మోహన మురళి అధికార పార్టీకి చమ్మ చక్క ఆడుతూ అవినీతి పరులకు వత్తాసు పలుకు తున్నారని పంచాయతీ ప్రజలు ఆరోపించారు.

# అధికారికంగానే దొంగ ఓట్లు చేర్పులు...



తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, సెప్టెంబర్ 05 (ప్రజాపాలన న్యూస్):, ఇప్పటి వరకు రాజకీయ పార్టీల నాయకులు దొంగ ఓట్లను చేర్పించడం చూశాం అయితే ఇప్పుడు అధికారికంగా దొంగ ఓట్లను అధికారులు చేర్పులు చేస్తుండటం హేయమైన చర్య అని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని దుయ్యబట్టారు. చంద్రగిరి నియోజకవర్గంలోని చంద్రగిరి మండలం తాసిల్దార్, పాకాల మండల తాసిల్దార్, రామచంద్రాపురం మండలం తాసిల్దార్, తిరుపతి రూరల్ మండలం తహశీల్దార్, తిరుపతి అర్బన్ మండలం తహశీల్దార్, ఆర్డిఓ, కలెక్టర్ కార్యాలయంలో ఈ మేరకు సోమవారం ఆయన వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో అత్యధికంగా దొంగ ఓట్లు కలిగిన నియోజకవర్గాలలో చంద్రగిరి వుండటం సిగ్గుచేటని అన్నారు. దొంగ ఓట్లకు వ్యతిరేకంగా టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలకు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్లు స్పందించడంతో బి.ఎల్.ఓ స్థాయి నుండి జిల్లా కలెక్టర్ వరకు దొంగ ఓట్లు ఏరివేతలో పాల్గొన్నట్లు తెలిపారు. అయితే అధికార పార్టీ ఎంఎల్ఏ వత్తిడికి తలొగ్గిన అధికార యంత్రాంగం కార్యాలయంలో కూర్చుని ఓటర్ల జాబితాకు సంబంధించిన కీ సహాయంతో నేరుగా దొంగ ఓట్ల చేర్పులకు పాల్పడుతుండటం క్షమించరాని నేరమన్నారు. భవిష్యత్తులో దొంగ ఓట్ల చేర్పులకు పాల్పడిన అధికారులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు అప్రమత్తతో వ్యవహరించి కొత్తగా చేరుతున్న దొంగ ఓట్లపై నిఘా పెట్టాలన్నారు. దొంగ ఓట్లపై వెనక్కి తగ్గవద్దనీ, తొలగించేంత వరకు క్యాడర్ చేసే పోరాటానికి పార్టీ అండగా వుంటుందన్నారు

# జిల్లాలో ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా...!

### పేదల బియ్యంతో కోట్లకు పడగెత్తిన దళారీలు...!

### జిల్లాల వారీగా దందా సాగిస్తున్న రేషన్ మాఫియా...!

### నిత్యం కాకినాడకు పోర్ట్ కు తరలివెలుతున్న కోట్ల విలువైన పేదల బియ్యం...






ఏలూరు, సెప్టెంబర్ 04, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమ రేషన్ దందా పెద్ద ఎత్తున జరుగుతుందనే ప్రచారానికి ఊతం ఇస్తూ ప్రతి రోజూ ఏదో ఒక ప్రాంతంలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీలు పట్టుబడుతుండటవే దీనికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రత్యేకించి రేషన్ బియ్యం పక్కదారి పట్టడంలో అన్ని ప్రధాన ప్రభుత్వ శాఖల అధికారుల పాత్ర కీలకంగా ఉన్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా చూడాల్సిన పౌరసరఫరాల శాఖలోని జిల్లా స్థాయి అధికారులు నుంచి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ విభాగంలోని వివిధ హెూదాల్లో ఉన్న వారి వరకు బియ్యం దందా సాగించే వారికి తమ వంతు సహకారం అందిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. కొన్ని జిల్లాల్లో అధికారులు కంటితుడుపు చర్యలు అన్నట్లుగా మామూళ్లు ఇవ్వలేని గ్రామ, మండల స్థాయిలోని ఆటోలు, ట్రాలీలను అప్పుడప్పుడు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో, వారి అండదండలతోనే అక్రమ రేషన్ మాఫియా తమ దందాను కొనసాగిస్తుందనడానికి నామమాత్రంగా జరుగుతున్న దాడులే నిదర్శనమని చెప్పవచ్చు. మామూళ్ల మత్తులో పడి అధికారులు పేదల బియ్యమే కదా అక్రమ రవాణా జరిగేది అని, తమకు పట్టనట్లు వ్యవహరించడంతో ఈ రేషన్ అక్రమ దందా అక్రమార్కులకు వరంలాగా మారిందని చెప్పవచ్చు... వివరాల్లోకి వెళితే.........

రాష్ట్రంలో ఎక్కడ చూసినా రేషన్ బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతున్నప్పటికి ఫిర్యాదులు వస్తే తప్ప అధికారులు స్పందించడం లేదనేది జగమెరిగిన సత్యం. స్థానిక అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతుండగా జిల్లా కేంద్రం నుంచి విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టి దాడులు జరిపి అడపా, దడపా కేసులు నమోదు చెయ్యడం మినహా, పెద్ద ఎత్తున రేషన్ బియ్యం పట్టుబడిన దాఖలాలు ఎక్కడా లేవు. అక్రమార్కులు ఆలోచనల్లో కేవలం రెండువారాల వ్యవధిలోనే పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ఆదాయం లభిస్తుండడంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా వైపు మొగ్గు చూసే వ్యాపారుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదన్న వాస్తవం ప్రజలకు తెలియనిది కాదు. గ్రామీణ ప్రాంతాలలో రేషన్‌బియ్యం అరకొర సేకరణ చేసే వారిసంఖ్య రోజు, రోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రేషన్ బియ్యం దందా ఓ మాఫియాగా తయారైయిందనే విమర్శలు పెరిగాయి. గ్రామాలు, పట్టణాల్లోని నుంచి సేకరించే బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దులు దాటించాలన్నా, రైస్ మిల్లులకు చేరవేయాలన్న జిల్లాల స్థాయిలో కొందరు వ్యక్తులు అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. రెండు దశాబ్దాల క్రితం ఒక చిన్న పట్టణంలో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి, కమీషన్ మీద అమ్ముకుని చిన్నగా తన దందా సాగించిన ఓ వ్యక్తి ఇప్పుడు విజయవాడ కేంద్రంగా చేసుకొని రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారులను శాసించే స్థాయికి ఎదిగాడు అంటే రేషన్ బియ్యం అక్రమ తరలింపులో ఎంత పెద్ద మొత్తంలో చేతులు మారుతుంది అన్న విషయాన్ని తెలుసుకోవచ్చు. చిన్నగా సాగించిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం అంచలంచెలుగా అభివృద్ధి చెందడంతో లీడర్ గా మారి ఇవ్వాళ రాష్ట్రంలోనే అధిక మొత్తంలో రేషన్ బియ్యం సరఫరా చేస్తూ డాన్ గా దందా సాగిస్తున్నాడని ప్రచారం జోరుగా సాగుతోంది. రెవెన్యూ అధికారులతో సహకారంతోపాటు అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించే క్రమంలో తన వాహనాలను జిల్లాల సరిహద్దులు దాటించడానికి ఆ మార్గంలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లను ఈ వ్యాపారి తన అనుచరులతో మేనేజ్ చేస్తున్నట్లు సమాచారం. కాగా బియ్యం వ్యాపారులను బ్లాక్మెయిల్ చేసే మరికొందరికి కూడా ప్రతి నెలా ముడుపులు అందిస్తూ తన సామ్రాజ్యాని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించుకోవడంలో ఆ వ్యక్తి సఫలీకృతుడు అయినట్లు తెలుస్తుంది. అక్రమ రేషన్ బియ్యం సరఫరా చేస్తున్నాడని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అతనిపై, అతని అనుచరులపై పోలిసులు, రెవిన్యూ, విజిలెన్స్ అధికారులు నామ మాత్రంగా అడపాదడపా కేసులను నమోదు చేస్తున్నారు. కేసులు నమోదు చేసినప్పటికీ అధికారుల స్థాయిని బట్టి సమయానుకూలంగా వారికి మూడు పులి చెల్లిస్తూ సదరు డాన్ ఉపశమనం పొందుతున్నట్లు సమాచారం. పట్టుబడిన దానికంటే గమ్యస్థానం చేరిన రేషన్ బియ్యానికి రెట్టింపు ఆదాయం రావడంతో అన్ని ఉమ్మడి జిల్లాల్లో కనీసం 5 నుంచి 10 మంది చొప్పున రేషన్ బియ్యం సేకరించడానికి తన అనుచరులను నియమించి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ పంపిణీ చేస్తున్న పేదల బియ్యాన్ని క్రమంగా పందికొక్కుల్లా మింగుతూ అధికారులకు, ప్రభుత్వానికి అక్రమార్కులు సవాల్ విసురుతున్నారు. ప్రతి నెలా వందల కోట్ల విలువైన పిడిఎస్ బియ్యాన్ని కాకినాడ ఫోర్ట్ కు తరలిస్తూ ఈ దళారులు కోట్లు విలువైన ప్రభుత్వ, పేదల ధనాన్ని కొల్లగొడుతున్నారు. కృష్ణ, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలతో సహా మరో 10 జిల్లాల్లో కనీసంగా 50 మంది వ్యక్తులు ఈ బియ్యం దందాతో పాలుపంచుకుంటూ కోట్ల రూపాయలు కూడబెట్టారని తెలుస్తోంది. ప్రతి జిల్లాలో రేషన్‌కార్డుదారుల నుంచి నేరుగా బియ్యని తమ తమా అనుచరులతో సేకరించి వాటిని ఊరుకు దూరంగా వున్న పాడుబడిన రైస్ మిల్లులు, గోడౌన్లలో, తోటల్లో నిల్వ ఉంచి సమయం చూసుకుని, కొత్త సంచుల్లో ప్యాకింగ్ చేసి అమ్ముకుంటూ కొందరు బడా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని చోట్ల ప్రభుత్వం ఇచ్చే గోనె సంచులను సైతం విప్పకుండా తరలిస్తునారంటే రేషన్ డీలర్, రేషన్ ఇచ్చే వాహనదారుల పాత్ర కూడా ఎంత ఉందనేది కచ్చితంగా చెప్పవచ్చు. ఈ విషయంలో అడపా దడప అధికారులు చేసే దాడుల్లో ఈ సంచులు బయట పడుతుండటంతో అధికారులను సైతం విస్మయానికి గురిచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. సగటున ప్రతినెలా కోట్ల రూపాయల మేర రేషన్ బియ్యం అక్రమ వ్యాపారం జోరుగా సాగుతుండడంతో పెట్టుబడి పెట్టిన వ్యాపారులకు అన్ని ఖర్చులు పోను అంతే పెద్ద మొత్తంలో లాభాలు వస్తున్నట్లు తెలుస్తోంది. కిలో రూ.10 మేర కొనుగోలు చేసే వ్యాపారులు అక్రమార్కులకు కిలోకు మరో రూ.5 లాభం వేసుకుని అమ్ముతున్నారు. ఈ అక్రమార్కులు జిల్లా సరిహద్దులు దాటించడం వల్ల వారు కిలోకి రూ.25 నుంచి రూ.30 వరకు లాభాలకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తుంది. మామూళ్లు, రవాణా ఖర్చులు పోను రూపాయికి రూపాయి లాభం వస్తుండడంతో, రాష్ట్రంలో అక్రమ బియ్యం రవాణా చేసే వ్యాపారుల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతుందనటంలో అతిశయోక్తి లేదు. దీనితో ఇటీవల విజయవాడకు చెందిన రేషన్ డాన్ ఏలూరు జిల్లాలో వున్న రేషన్ బియ్యం వ్యాపారులతో ఓ సమావేశాన్ని నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా సేకరించిన బియ్యాన్ని తావే తీసుకుని వెళతామని, మధ్యలో రేషన్ బియ్యం తరలిస్తున్న లారీలు పట్టుబడినా, మీకు సంబంధం లేదన్న ఒప్పందం కుదుర్చుకున్నట్టు సమాచారం. ఈ సమావేశంలో కొత్తూరుకు చెందిన కుమార్, అగ్రహారానికి చెందిన రాంబాబు, మహేష్, వైఎంహైచ్ఏ కు చెందిన కృష్ణ, నాగరాజు, సాయి, తడికలపూడికి చెందిన రాజా, చింతలపూడి చెందిన చిలకా ఇలా సుమారు 30మందికి పైగా రేషన్ మాఫియా వ్యాపారులు పాల్గున్నట్టు సమాచారం. ఈ సమావేశానికి ముఖ్య కారణం గత 6మాసాలుగా జిల్లాలో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ వేలం ఎపుడు నిర్వహించేది, ఏవరు ఆ వేలంలో కొనుగోలు చెయ్యాలి అన్న విషయాలపై తీవ్ర చర్చ జరిగిన్నట్టు సమాచారం. ఇప్పటికైనా అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో కలసి పనిచేస్తే రేషన్ అక్రమార్కుల ఆగడాలకు అడుకట్ట వేయడంతో పాటు పేదలకు అందవలసిన బియ్యాని ప్రక్కదారి పట్టకుండా అరికట్టవచ్చని పలువురు కోరుచున్నారు. అధికారులు చేపట్టే చర్యలకు ప్రభుత్వం కూడా తన వంతు సహకారం అందిస్తే పేదల బియ్యాన్ని కొల్లగొడుతున్న పందికొక్కులకు అడ్డుకట్ట వేయవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆదీసిగా చర్యలు తీసుకుంటుందని ఆశిద్దాం.....

## లబ్ధిదారులను ఇళ్ల స్థలాల కేటాయించాలి

**జిల్లా కలెక్టర్ వినతి పత్రం. ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు**




గోకవరం సెప్టెంబర్ 4 ప్రజాపాలన: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో గోకవరం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు పంచాయతీ పరిధిలోనే ఇళ్ల స్థలాలు కేటాయించాల ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు కోరారు. రాజమహేంద్రవరం కలెక్టర్ కార్యాలయంలో సోమవారం కలెక్టర్ ను కలిసి ఆమె వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ జగనన్న కాలనీల గోకవరం గ్రామంలో 1400 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో 600 మందికి తంటికొండ వెళ్లే దారిలో భూమిని కొనుగోలు చేసి స్థలాలు కేటాయించడం జరిగిందన్నారు. మిగిలిన 800 మందికి రాజమహేంద్రవరం వెళ్లే దారిలో స్థలాలను చదును చేయగా ఆ అండ్ కోర్టు వివాదాలతో పంపిణీ నిలిచిపోయిందన్నారు. దీంతో వీరికి తంటికొండకు వెళ్లే దారిలోనే స్థలాలు కేటాయించేందుకు 2022లో అప్పుడు జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ఏరియల్ సర్వే చేయించారన్నారు. కానీ ఇటీవల కృష్ణునిపాలెం పంచాయితీ పరిధిలో భూమిని కొనుగోలు చేసి ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తంటి కొండకు వెళ్లే దారిలో ఉన్న పొలాలు ఎకరం కేవలం రూ.25 లక్షలకే ఇచ్చేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని, కానీ చౌకగా వస్తున్న ఆ భూములను కాదని కృష్ణునిపాలెంలో రూ.45 లక్షలకు కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారూ. ఇలా జరిగితే ప్రభుత్వానికి కొనుగోలు వ్యయం పెరగడంతో పాటు లబ్ధిదారులకు ఇష్టం లేని చోట స్థలాలు కేటాయించినట్లు అవుతుందన్నారు. లేనిపక్షంలో గోకవరం పంచాయతీ పరిధిలో సీలింగ్ భూములను పరిశీలించాలన్నారు. దీనిపై కలెక్టర్ మాధవిలత సానుకూలంగా స్పందించారు. గోకవరం పరిధిలో సీలింగ్ భూములు వివరాలను తమకు అందించాలన్నారు. తక్కువ ధరకు భూములు దొరికితే కొనుగోలు చేసి కేవలం వారం రోజుల్లోనే పట్టాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ సీట్లు అమ్ముకోవడం దారుణం...

**బిసి సెల్ ఉపాధ్యక్షులు జె.యస్.నగేష్.**



గోకవరం సెప్టెంబర్ 4 ప్రజాపాలన: వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని ఎంబీబీఎస్ సీట్లను అమ్మకానికి పెట్టి, వాటి ద్వారా,లక్షలకు,లక్షలు సంపాదించాలనే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని,టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు జె.యస్.నగేష్ ఒక ప్రకటనలోఆరోపించారు. వైసిపి ప్రభుత్వ నిర్ణయంతో విద్యా పథకాల్లో బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీరని అన్యాయం జరుగుతుందని,నగేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాట్కైన మెడికల్ కాలేజీల్లోని సీట్లను కూడా అమ్మకానికి పెడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత దుర్మార్గమన్నారు. కన్వీనర్ కోటాలో 50 శాతం సీట్లు, 35 శాతం సీట్లు సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలో, ఎన్ఆర్ఐ కోటాలో మిగిలిన 15 శాతం సీట్లు సైతం భర్తీ చేసేందుకు సిద్ధ పడడం,దారుణమన్నారు.ఈ నిర్ణయంతో అధికంగా నష్టపోయేది బడుగు బలహీన వర్గాలేనని,నగేష్ అన్నారు. ఎస్సీ విద్యార్థులు 48 సీట్లు, ఎస్టీ విద్యార్థులు 19 సీట్లు, బీసీ విద్యార్థులు 93 సీట్లు నష్టపోతారన్నారు. మొత్తంగా కొత్త కాలేజీల్లో 160 సీట్లు బడుగు, బలహీవర్గాలకు దూరం చేయడం సరైన నిర్ణయం కాదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకుని, బడుగు, బలహీన వర్గాలకు దామాషా పద్ధతి ప్రకారం సీట్లు పొందేలా చూడాలని కోరారు. లేనిపక్షంలో టిడిపి రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపట్టడానికి సిద్ధమని ప్రకటించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీపీయం ధర్నా




చీరాల, సెప్టెంబర్ 04, ప్రజాపాలన : ప్రజా సమస్యలను పరిష్కరించాలని, విద్యుత్ చార్జీలను, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించి, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ, సీపీఎం చీరాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం చీరాల తహసీల్దార్ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా సమస్యలను గాలికొదిలేసి, కార్పొరేట్ లకు సేవలు చేస్తున్నారని విమర్శించారు. ఒకవైపు ఆకాశాన్ని అంటుతున్న అధిక ధరలు, మరోవైపున ఉపాధి లేమితో, ప్రజలు ఇబ్బంది పడు తుంటే, మూలిగే నక్కపై తాటికాయ పడిన చందంగా, రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో, విద్యుత్ చార్జీలను పెంచటం దారుణమన్నా రు. చీరాల పట్టణంలోఅర్హులైన పేదలకు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణంలో మౌలిక వసతులు కల్పించాలని, కుందేరుని ఆధునీకరించి, పట్టణ డ్రైనేజిని కుందేరుకి అనుసంధానం చేయాలని కోరారు. పట్టణంలో ప్రభుత్వం సెయింట్ ఆన్స్ వద్ద, నిర్మించి ఇచ్చిన ఇళ్లు శిథిలావస్థ కు చేరి, ప్రమాదకరంగా మారాయన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో సిపిఎం చీరాల పట్టణ కమిటీ కార్యదర్శి నలతోటి బాబూరావు, కమిటీ సభ్యులు ఎమ్.వసంతరావు, లింగం జయరాజు, పి.సాయిరామ్, జి. ఏసురత్నం ప్రజావేదిక, పి.ఆ దిశంకర్, పట్టణ పౌరసంఘాల సమాఖ్య, సీపీఎం నాయకులు ఐ.వి.ప్రసాద్, కె.రాజాలు, భావన్నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబు తో సాధ్యం

**ప్రజలకు పిలుపునిచ్చిన టిడిపి శ్రేణులు**



గోకవరం సెప్టెంబర్ 4 ప్రజా పాలన: గోకవరం మండలం కామరాజు పేట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ మహాశక్తి కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ అడపా భరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహా శక్తి కమిటీ చైర్మన్ ఎస్వీఎస్ అప్పలరాజు, డాక్టర్ పాలూరి బోస్ బాబు,కంచుమర్తి రాఘవ హాజరై మహిళలతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా నెగ్గించుకోవాల్సిన అవసరం,ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసిపి అధికారం చేపట్టి సామాన్య ప్రజలకు ఉపాధి లేకుండా చేసిందని, ఇసుక మాఫియా చెలరేగిపోయి సామాన్యులకు ఇసుకను అందుబాటులో లేకుండా చేసిందని, కొన్ని లక్షల కుటుంబాలు రోడ్డున పడ్డాయని నాయకులు తెలిపారు. కరెంట్ బిల్లులను 8 సార్లు పెంచి సామాన్యుల జీవితాల పై భారం మోపారని తెలిపారు. చంద్రబాబు నాయుడు మినీ మేనిపెస్టో విడుదల చేశారని ఆ మేనిఫెస్టో ద్వారా ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి సంవత్సరానికి 15 వేల రూపాయలు, కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తూ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందించడమే లక్ష్యంగా మహాశక్తి పథకాన్ని రూపొందించడం జరిగింది . మహిళలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలినాటి ధర్మానందకుమారి,నకిరెడ్డి సూర్యవతి,గెద్దాడ సత్యవేణి, రాపాక లక్ష్మి, గుమ్మల్ల అనంతలక్ష్మి, గుండుపల్లి సుజాత,,చెక్కా మరియ,గొల్లవిల్లి శ్రీదేవి,,తిప్పన సత్యవతి, గొల్లవిల్లి వరలక్ష్మి,చెల్లా రాజ్యలక్ష్మి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
మంగళవారం 05, సెప్టెంబరు 2023

## వారిది మోసం.. వీరిది ప్రోత్సాహం

నాగరికత అభివృద్ధిలో కీలకమైనవి సంచార జాతులు. కానీ ఆ జాతుల ప్రజల జీవన ప్రమాణాలను ఇప్పటి వరకు దేశాన్నేలిన పార్టీలు ఏనాడూ పట్టించుకొన్న పాపాన పోలేదు. దీంతో దశాబ్దాలుగా చేయని నేరాలకు నేరగాళ్ల ముద్రను భరిస్తున్న ఆ జాతులు అభివృద్ధికి దూరంగా జీవిస్తున్నాయి. కానీ తెలంగాణ లో మాత్రం బీఆర్ఎస్ ప్రభుత్వం మీకు మేమున్నామంటూ ముందుకొచ్చి వారి అభ్యున్నతికి శ్రీకారం చుట్టింది. వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేసి శాశ్వత నివాసాన్ని కల్పిస్తున్నది. వారి వ్యాపారాలకు ఆర్థిక సాయాన్ని అందించి స్వయం ఉపాధికి బాటలు పరుస్తున్నది.సంచార జాతుల అభ్యున్నతి కోసం కేంద్ర సామాజిక న్యాయ శాఖ అనేక కమిటీలు వేసి అనేక అధ్యయనాలు చేసింది. ఎన్నో కమిషన్లు సంచార జాతుల దయనీయ జీవితాల్లో కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు వెలుగులు నింపాలని నివేదికలిచ్చాయి. కానీ వీటిని ఇప్పటివరకు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఏనాడూ అమలు చేయలేదు. రాజ్యాంగంలోనూ వీరికి సరైన రక్షణలు కల్పించలేదు. దేశంలోని సంచార జాతుల జీవన స్థితిగతులపై సమగ్రంగా చర్చించి వారి అభ్యున్నతికి చేపట్టాల్సిన చర్యల గురించి ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. కొన్ని దశాబ్దాల క్రితం సంచార జాతులు రాజులకు గూఢచారులుగా ఉంటూ రాజ్యాన్ని శత్రువుల బారి నుంచి కాపాడేవారు. బ్రిటిష్ పరిపాలనలో చేపట్టిన జనాభా లెక్కల ప్రకారం సైనిక శిక్షణ పొందిన సంచార కులాలు దాదాపు 500 ఉన్నట్లుగా తెలుస్తున్నది. వీరిని పూర్తిగా నాశనం చేయకుండా భారతదేశం మొత్తాన్ని ఆక్రమించి పరిపాలించడం అసాధ్యమని గ్రహించిన బ్రిటీషర్లు నేరాలను అదుపు చేయాలనే సాకు చూపించి క్రిమినల్ ట్రైబ్ యాక్ట్ -871 చట్టం తీసుకొచ్చి ఆయా కులాల్లో పుట్టిన వారందరినీ "బార్న్ కిమినల్స్"గా ముద్ర వేసి కనిపించిన వారందరినీ జైళ్లలో పెట్టారు. ఈ చర్యలతో ఈ జాతుల వారు సంచార జీవితాలు గడపాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే ఈ అమానుష చర్యను సాహూ మహారాజ్ తన రాజ్యంలో రద్దు చేశారు. అయితే ఇండియన్ పీనల్ కోడ్ 1860, పోలీస్ యాక్ట్ 1851, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, స్థానిక చట్టాల్లో సంచార జాతుల వారిపై బ్రిటీషర్లు దొంగలనే ముద్ర వేశారు. దీంతో ఈ జాతుల ప్రజలు కులాల పేర్లు చెప్పుకోకుండా సంచార జీవనం చేస్తూ కుటుంబ పోషణ కొరకు కళలు, పురాణాల ప్రదర్శన, నాటు మందులు తయారీ చేస్తూ జీవించారు. ఊర్ల బయట గుడిసెలు వేసుకుని పరదేశీలుగా పరిచయం చేసుకుని గంగిరెద్దుల, జంగం, కాటిపాపల, మేదరి, పంబాల, పెద్దమ్మల వాళ్లు, ముత్యాలమ్మల వాళ్లు, మందుల, కూనపులి, పటా, రాజన్నల, గోతాల, వీరముష్టి, పూసల, దాసరి తదితర కులాలతో కలిసి మెలిసి సంచార జీవనం గడుపుతున్నారు. వీరంతా ఇప్పటికీ ప్రత్యేకమైన లిపి లేని భాష మాట్లాడుతారు.ఇలా దుర్భర జీవితాలు గడుపుతున్న సంచా ర జాతుల గురించి భారత జాతీయ కాంగ్రెస్ గానీ, మహాత్మా గాంధీ గానీ, స్వరాజ్యపార్టీ గానీ ఏనాడూ పట్టించుకోలేదు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ జాతు లు, కులాల ప్రజలకు స్వేచ్ఛ లభించలేదు. 1949 లో అనంతశయనం అయ్యంగార్ చైర్మన్‌గా ఉన్న కమిటీ సంచార జాతుల స్థితిగతులపై అధ్యయనం చేసి సంచార జాతులపై బ్రిటీష్ కాలం నాటి చట్టాన్ని రద్దు చేయాలని సూచించింది. సంచార జాతుల స్థిర నివాసానికి, పునరావాసానికి, సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర పభుత్వాలు 50o50 శాతం బడ్జెట్‌ను 10 సంవత్సరాల పాటు కేటాయించాలని సూచించింది.సంచార, అర్ధ సంచార, విముక్త జాతులను 1952 ఆగస్టు 31న డీ నోటిఫైడ్ ట్రైబ్స్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కొన్ని కమిషన్లు సంచార, అర్ధ సంచార జాతులకు విద్యా, ఉద్యోగ నియమాకాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు ఇవ్వాలని సూచించాయి. కానీ నేటివరకు ఏ కేంద్ర ప్రభుత్వమూ కమిషన్లు, కమిటీలు చేసిన సిఫారసులను అమలు చేయలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1968లో అనంతరామన్ కమిషన్ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సూచనల ప్రకా రం గతంలో ఉన్న ఈడీఎన్‌టీ, ఎస్టీ,ఎస్,ఎన్,టీ కులాల ధ్రువీకరణ పత్రాలు రద్దు చేసి కొందరు జాతుల వారిని బీసీల్లో కలిపి ఏబీసీడీలుగా వర్గీకరించారు. కొన్ని అభివృద్ధి చెందిన కులాలను బీసీ -ఏలో చేర్చడం వల్ల ఈ సంచార జాతులు బీసీ-ఏలో ఉన్న రిజర్వేషన్ ఫలాలను అందుకోలేకపోతున్నారు. ఎస్సీ, ఎస్టీల్లో అణగారిన వర్గాల వర్గీకరణ లేకపోవడం వల్ల ఆ అభివృద్ధి ఫలాలు కూడా వీరికి అందడం లేదు. మండల్ కమిషన్ సిఫారసుల ప్రకారం 1993 నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో అమలవుతున్న 27 శాతం రిజర్వేషన్ల ఫలితాలను కూడా వర్గీకరణ లేకపోవడం వల్ల సంచార జాతులు అందుకోలేకపోతున్నాయి. స్థానిక సంస్థల్లోని 33శాతం రిజర్వేషన్లలో ఇదే సమస్య. 2002లో ఏర్పాటు చేసిన జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్ డీఎన్‌టీ, ఎస్టీ, ఎస్, ఎన్, టీల అధ్యయనానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని సూచించింది. దీనిపై 2008లో బాలకృష్ణ రేణుకే కమిషన్ తన నివేదికలో 72 ప్రతిపాదనలు చేసినా దాన్నీ పార్లమెంట్‌లో చర్చించకుండా అటకెక్కించారు. ఆ తర్వాత బీజేపీ ప్రభుత్వం నియమించిన బిక్కురామ్ ఇదాటే కమిషన్ నివేదిక పైనా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. సంచార జాతులకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించిన బీజేపీ ఆ తర్వాత తన హామీని విస్మరించింది.డీఎన్‌టీ సమస్యలు, చట్టాలు కేంద్రం పరిధిలో ఉంటాయి. కానీ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు గడిచినా కాంగ్రెస్, బీజేపీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వాలు సంచార జాతులకు ఇసుమంతైనా న్యాయం చేయలేదు. పైసా కూడా నిధులివ్వలేదు.తెలంగాణ రాష్ట్రంలో మాత్రం నేడు సంచారజాతులు సగర్వంగా తలెత్తుకుని బతుకు తున్నాయి. సంచార జాతుల వృత్తులను పరిరక్షించిన బీఆర్ఎస్ ప్రభుత్వం చిరు వ్యాపా రులకు ఆర్థిక చేయూతను అందిస్తున్నది. ఇటీవలే కొన్ని అనాథ కులాలను గుర్తించి బీసీ-ఏలో చేర్చింది. గుర్తింపు లేని మరో 21 కులాలను గుర్తించి సర్టిఫికెట్లు జారీ చేసింది.సంచార జాతులు ఆత్మ గౌరవంతో బతకాలని ఉప్పల్‌భగాయత్‌లో ఆత్మగౌరవభవనం నిర్మిస్తున్నది. చాలా ప్రాంతాల్లో డబుల్ బెడ్రూంలు కేటాయిస్తూ వారి సంచార జీవనానికి స్థిర నివాసం కల్పించే ప్రయత్నం చేస్తున్నది. పూసల, బాలసంత, మందెచ్చుల తదితర సంచార కులాలు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు ఎంబీసీ కార్పొరేషన్ నుంచి రూ.50 వేలు ఆర్థిక సాయం చేస్తున్నది. తాజాగా బీసీలకు చేస్తున్న రూ.లక్ష సాయం పథకంలో సంచార జాతులవారికి ప్రాధాన్యమిచ్చింది. సంచార జాతులు, కులాల వారికి రాజకీయాల్లో ఎదిగే అవకాశం కల్పిస్తే బాగుంటుంది. వారి జీవితాలను మరింత మెరుగుపరచడానికి ప్రత్యేక కార్పొరేషన్ గానీ, కమిషన్ గానీ నియమించాల్సిన అవసరం ఉన్నది. సంచార జాతులన్నింటినీ ఎంబీసీ జాబితాలో చేర్చి ప్రత్యేక రిజర్వేషన్లు కేటాయిస్తే ఈ జాతుల ప్రజలు విద్యావంతులై తమ జీవితాలను తీర్చిదిద్దుకుంటారు.

# పూజకు పనికిరాని పువ్వులెన్నో-సమతా సైనిక దళ్

మనువాదుల పాలనలో అర్హత కలిగి ఉండి, గుర్తింపుకు నోచుకోని, తమ సర్వస్వమును విద్యార్థులను తీర్చిదిద్దడానికి, తమ శక్తి యుక్తులను సమాజాన్ని విద్యాపరంగా అభివృద్ధి చేయడానికి అంకితభావంతో పనిచేస్తున్న అధ్యాపకులకు క్రాంతి జ్యోతి అమ్మా సావిత్రిబాయి పూలే స్మారక అవార్డులను టీచర్స్ డే సందర్భంగా, సమాజం గుర్తింపు ఇవ్వకపోవడం దురదృష్టకరము. ఏ సమాజం అయితే టీచర్స్ ను గౌరవించదో ఆ సమాజం సామాజికంగా అచేతనానికి, వెనుకబాటుతనానికి గురైందని చెప్పవచ్చు.వందకు, వందశాతం అర్హత కలిగిన క్రాంతి జ్యోతి అమ్మా సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3న నిజమైన టీచర్స్ డే గా గుర్తించకుండా, అర్హత లేని వారి జన్మదినాన్ని టీచర్స్ డే గా జరుపుకొనడం ఒక అసత్యాన్ని సత్యంగా సంస్థాగతంగా ప్రచారం చేయడమే!సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రచారం చేస్తూ, వారి జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపించుచున్నది. ఉపాధ్యాయ అనేది ఆర్య బ్రాహ్మణ వర్ణంలో చదువు చెప్పే అర్హత కలిగిన వారి గుర్తింపు. ఇప్పటికి కూడా బ్రాహ్మణీయుల ఇంటిపేరు ఉపాధ్యాయగానే ఉన్నది. అందుచేతనే మేము అధ్యాపకులు లేక ఇంగ్లీషులోని టీచర్స్ గానే పిలుస్తున్నాము.నిజంగా సర్వేపల్లి రాధా కృష్ణన్ టీచర్స్ డే జరుపుకోనేతంతటి గొప్ప వ్యక్తా? ఆయన గొప్పతనం ఏమిటి అని అడిగితే,ఆయన ఉపాధ్యాయుని స్థాయి నుండి రాష్ట్రపతిగా ఎదిగాడని చెపుతారు. అది ఆయన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన అంశం.ఇక సర్వేపల్లి రాధాకృష్ణన్‌సమాజంలో బడుగు బలహీన వర్గాలకు ఏదైనా సేవచేశార? విద్యా ప్రమాణాలపై ఎమైనా సంస్కరణలు చేశారా అంటే అయన జీవిత చరిత్రను మొత్తం అధ్యయనం చేసిన తర్వాత లేదనే చెప్పాలి.బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన అంశాల్ని పక్కకు పెడితే అయన సొంత భార్య శివకమ్మనే చదువుకునేందుకు ప్రోత్సహించ లేదు, అంగీకరించ లేదు. వారి జీవిత చరిత్ర మొత్తం పరిశీలిస్తే అయన సొంత కుమారుడు సర్వేపల్లి గోపాల్ రాసిన పుస్తకం లైఫ్ హిస్టరీ అఫ్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ పుస్తకాన్ని పరిశీలిస్తే అయన ఎంత స్త్రీలోలుడో అర్థం అవుతుంది. పనిచేసే చోట స్త్రీలను వేదించేవాడని సొంత కొడుకే రాశాడు. కేవలం అయన వేదింపులకు తట్టుకోలేక స్త్రీలు తమ బంధువులను తీసుకొని వారి ఇంటిమీడికి వెళ్లి గొడవ చేసేవారని ప్రస్తావించాడు.సర్వేపల్లి రాధాకృష్ణన్‌రాసిన పుస్తకాలన్నీ సమాజానికి సంబందించినవి కావు. అవి కేవలం శృంగారానికి సంబందించిన పుస్తకాలే.మనువాద ప్రభుత్వాలు అయన బ్రాహ్మణుడు కాబట్టి అయన జయంతిని టీచర్స్ డే గా ప్రకటించింది. పౌర సమాజం సత్యాన్ని సత్యంగా ప్రకటించే బాధ్యతను తీసుకోవాలి.ఈ అసత్యాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత సత్యవంతులపై ఉన్నది.సర్వేపల్లి రాధాకృష్ణన్ నిజంగా గొప్ప ఉపాధ్యాయుడా? "ఇండియన్ ఫిలాసఫీ" పుస్తకం సర్వేపల్లి రాధాకృష్ణన్ స్వయంగా రాసినదేనా? సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇండియన్ ఫిలాసఫీ పుస్తకాన్ని రాయకపోతే మరి ఎవరు రాశారు? ఆయన ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవి పొందడానికి కారణమైన "ఇండియన్ ఫిలాసఫీ" పుస్తకాన్ని వేరొకరి నుంచి దొంగిలించి తన పేరున అచ్చు వేయించుకున్నాడా? అవును ఈ ప్రశ్నలన్నీ ఎదుర్కొంటున్నది ఎవరో కాదు, ఎవరి జన్మదినాన్ని అయితే మనం ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామో, ఆ వ్యక్తే సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి దేశ అత్యున్నత పదవి చేపట్టిన మాజీ రాష్ట్రపతి గురించే. జాదునాత్ సిన్హా అనే విద్యార్థి కలకత్తా విశ్వవిద్యాలయంలో తన పీహెచ్డి అధ్యయనంలో భాగంగా సమర్పించిన థీసిస్ పరిశోధనా పత్రంను సర్వేపల్లి రాధాకృష్ణ ఆమోదించకుండా రెండు సంవత్సరాల కాలం వెళ్లదీసాడు. రెండు సంవత్సరాల తర్వాత ఇంగ్లాండ్ వెళ్లి అక్కడి నుండి "ఇండియన్ ఫిలాసఫీ పేరుతో విద్యార్థి సమర్పించిన టువంటి థిసిస్



పరిశోధన పత్రాన్నే పుస్తకంగా మార్చి తన పేరున అచ్చు వేయించుకోవడం జరిగింది.సర్వేపల్లి రాధాకృష్ణన్‌విద్యార్థి జాదునాత్ సిన్హా సమర్పించిన థీసిస్ ను దొంగలించి తన పేరును వేయించుకున్నటువంటి వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఎంతవరకు సమంజసం.సర్వేపల్లి రాధాకృష్ణ తాను రాష్ట్రపతి పదవి వరకు వెళ్లేందుకు కారణమైన పుస్తకం ఇండియన్ ఫిలాసఫీ పుస్తకం రెండు భాగాలుగా ఉంటుంది. రెండు భాగాలను సర్వేపల్లి రాధాకృష్ణ రాయలేదు. ఎప్పుడైతే పుస్తకం అచ్చు అయ్యిందో ఆ తర్వాత విద్యార్థి జాదునాత్ సిన్హాకు పీహెచ్డీ ఇవ్వడం జరిగింది. ఇండియన్ ఫిలాసఫీ థీసీస్ జాదునాథ్ రాస్తే, దానిని సర్వేపల్లి రాధాకృష్ణన్ రాసాడని, స్వయంగా అచ్చు వేయించుకొని, తన ఇండియన్ ఫిలాసఫీనీ జాదూనాద్ సిన్హా కాపీ కొట్టాడని కొట్టాడని నేరం మోపబడింది. అంటే ఇప్పుడు దొంగిలించిన నేరారోపణ విద్యార్థి పైకి వెళుతుంది. అయితే జాధునాధ్ మాత్రం తన ఓటమిని అంగీకరించిన లేదు.సర్వేపల్లి రాధాకృష్ణన్ కు వ్యతిరేకంగా కలకత్తా హైకోర్టులో కేసు వేయడం జరిగింది. ఆ విద్యార్థి ఆరోపించిన విషయం ఏమిటంటే తాను రెండు సంవత్సరాల క్రితం కలకత్తా విశ్వవిద్యాలయంలో థీసిస్ ను సమర్పించానని, థీసిస్ సమర్పించినట్లు ఆధారాలు కూడా ఉన్నాయని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారికి సమర్పించినటువంటి థిసిస్ ను మరో ఇద్దరు ప్రొఫెసర్స్ కు సమర్పించడం జరిగిందని, ఎందుకంటే ఆ థీసీస్ ను ఆ పరిశోధన పత్రాన్ని ముగ్గురు ప్రొఫెసర్లు చెక్ చేయవలసి ఉందని, ప్రొఫెసర్లు కూడా దీనికి సాక్ష్యంగా ఉన్నారని, థీసిస్ జాధునాథ్ సిన్హాది కాబట్టి ఆ పుస్తకం కూడా సిన్హాదని, హై కోర్టులో అఫడవిట్ ఫైల్ చేశాడు. థిసిస్ ను కోర్టువారు చదివినట్లయితే స్పష్టంగా అర్థమవుతుందని వాదించాడు.సర్వేపల్లి రాధాకృష్ణ ప్రచురించిన ఇండియన్ ఫిలాసఫీ అధ్యాయాలు మొత్తం జాదునాథ్ సిన్హా థీసిస్ లోనివే.సర్వేపల్లి రాధాకృష్ణ తొందరపాటు వల్ల జాదునాథ్ థిసిస్ ను యధాతథంగా కొంచెం కూడా మార్పులు చేయకుండా మక్కీకి మక్కి దింపేశాడు. ఎందుకంటే ఆ పుస్తకం రెండు భాగాలలో ఉంటుంది. పెద్ద పుస్తకం తక్కువలో తక్కువ అంటే రెండు వేల పేజీలు పుస్తకం. అంత త్వరగా మార్చలేక పోయాడు ఒకవేళ సమయం ఉండి ఉంటే కొద్దో గొప్పో మార్చి ఉండేవాడేమో!సర్వేపల్లి రాధాకృష్ణన్, జాదునాథ్ సిన్హా సమర్పించినటువంటి థీసిస్ ను దొంగిలించాడు అని స్పష్టంగా తెలుస్తుంది.అయితే జాదునాథ్ కోర్టు తీర్పు కన్నా ముందే తన కేసును వెనక్కి తీసుకోవడం జరిగింది. కోర్టు నుండి కేసు వెనక్కి తీసుకోవడానికి రాధాకృష్ణన్ ఆ విద్యార్థికి పదివేల రూపాయలు ఇవ్వటం జరిగింది.రాధాకృష్ణన్ ను ఎదుర్కొని నిలబడేందుకు తన శక్తి చాలదు. అందుకే తనకు న్యాయం జరుగుతుందని నమ్మకం లేక రాజీ పడ్డాడు.రాధాకృష్ణ తన విద్యార్థి థీసిస్ దొంగిలించి ఇండియన్ ఫిలాసఫీ పుస్తకం పేరుతో ముద్రించు ఉన్నాడు అని కలకత్తా "మోడ్రన్ రివ్యూ పత్రికలో వచ్చింది."అందులో రాధాకృష్ణన్ మరియు జాదునాథ్ కు ఈ మధ్యన సుదీర్ఘమైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి.అయితే సర్వేపల్లి రాధాకృష్ణన్ తన ఉత్తరాలలో అది కాకతాళీయంగా జరిగిందని జవాబు చెబుతూ వచ్చాడు, ఎందుకంటే పరిశోధన అంశం ఒక్కటే. రాధాకృష్ణ పై రాసిన అన్ని పుస్తకాలలో ఈ ప్రస్తావన ఉంది. ఇక ఇతర ప్రొఫెసర్లు వద్దకు కూడా థిసిస్ పంపబడింది. అందులో ఒకరు బ్రజేంద్రనాథ్ సీల్ ఆయన ఈ పూర్తి సమస్య నుండి తాను దూరంగా వున్నాడు, సర్వేపల్లి రాధాకృష్ణ చాలా కష్టంతో ఈ వ్యవహారం అంతటిని నెమ్మదిగా సరి చేసుకున్నాడు. హైకోర్టు జడ్జీలును కూడా లోబరుచుకున్నాడు.జాదునాథ్ కు విషయం వివరించి పెద్దవాళ్ళతో మధ్యవర్తిత్వం నడిపించాడు.ఆ పెద్దమనిషి ఎవరో కాదు అందరికీ బాగా తెలిసిన వ్యక్తి కలకత్తా విశ్వవిద్యాలయ ఛాన్స్ లర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ.ఎందుకంటే కోర్టులో విచారణ జరిగితే కచ్చితంగా దొంగిలించిన విషయం తెలిసిపోతుంది. కాబట్టి కోర్టు బయటే సెటిల్మెంట్ చేసుకుంటే మంచిదని సర్వేపల్లి రాధాకృష్ణన్ పెద్దపెద్ద వ్యక్తులతో పైరవీలు చేయించాడు. అయితే ఆధారాలు ఏం స్పష్టం చేస్తున్నాయి అంటే జాదు నాథ్ సమర్పించిన థీసిస్ రాధాకృష్ణ పేరుతో అచ్చయిన ఇండియన్ ఫిలాసఫీ ఒక్కటే అని రికార్డ్ పరంగా నిరూపించబడింది. ఇప్పుడు చెప్పండి ఈ దేశం లో నిజమైన టీచర్లు ఎవరో?శూద్రకులంలో పుట్టి వేల సంవత్సరాలుగా విద్యకు దూరమైనా బడుగు బలహీన వర్గాలకు విద్యనందించి వారికోసం మొట్ట మొదటిసారిగా పాఠశాలలు స్థాపించి, పెళ్ళైన తొలి రాత్రి, మహాత్మా పూలే, సావిత్రి బాయి చేత పలక మీద అ, ఆ లు దిద్దించారు. దేశంలో శూద్రులు, అంటరాని వారు చైతన్యం అవుతుంటే చూడలేని మనువాదులు, సావిత్రి బాయి చదువు చెప్పడానికి వెళు_న్న క్రమంలో రాళ్ళతో దాడి చేశారు. ఆమె తల పగలగొట్టారు. ఆమెను రాళ్ళతో కర్రలతో కొట్టారు. పేడ బురద నీళ్ళు ఆమె మీద చల్లారు. బాలికల కోసం స్త్రీలకోసం, వితంతువుల తమ జీవితాంతం పోరాడినారు. సంతానం లేదనే కారణంగా ఒక బ్రాహ్మణ వితంతువుకు పుట్టిన బిడ్డను తమ కుమారుడిగా దత్తత తీసుకొని డాక్టర్ గా తీర్చిదిద్దారు. పూలే గారి కుమారుడు పేరు యశ్వంత్. డాక్టర్ అంబేద్కర్ గారి కుమారుడు పేరు కూడ యశ్వంత్. కాని వారి చరిత్ర మనకు తెలియనివ్వ లేదు. ఎందుకంటే మూలవాసులు చరిత్ర పుస్తకాలు కొంత వేరకే రాయకలిగారు.మనువాదులు దాచిన చరిత్రను బయటకు తీయాల్సిన అవసరం ఆదిభారతీయులపై ఉంది. చరిత్ర తెలియని వారు నూతన చరిత్రను నిర్మించలేరు. ఎవరైతే తమ చరిత్రను తెలుసుకోరో ఎవరైతే చరిత్ర నుంచి గుణపాఠం నేర్చుకోరో వారికి ఆ చరిత్రే గుణపాఠం నేర్పుతుంది. సింహాలు తమ చరిత్రను తెలుసుకోలేనంత కాలం వేటగాడు చెప్పిందే చరిత్ర అవుతుంది.క్రాంతి జ్యోతి అమ్మ సావిత్రిబాయి పూలే టీచర్స్ ట్రైనింగ్ పొందింది కానీ, మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ మాత్రం ఎన్నడూ టీచర్స్ ట్రైనింగ్ పొందలేదు. కొద్దికాలం విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ గా పని చేసినందుకే, ఆయన జయంతికి మనువాదులు ఇచ్చిన గుర్తింపు టీచర్స్ డే.టీచర్స్ డే అవార్డుకు అర్హత కలిగిన అధ్యాపకులను విద్యాశాఖాధికారులు గుర్తించకుండా, రాజకీయ నాయకుల సిఫార్సులకు, లాబీయింగ్ చేసుకునే విద్యాశాఖాదికారి బంధువులకు, తమ సొంత కులస్తులకు, తమకు తామే, అవార్డులను సిఫార్సు చేస్తున్నారు. ఈ తంతు కార్యక్రమం దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుచున్నది.నా 35 సంవత్సరాల సర్వీసులో షెడ్యూల్ ట్రైబ్ కు చెందిన మొదటి తరం చెంచులను, సంచార తెగలకు చెందిన పార్ధీలను పాఠశాలలో చేర్పించడం జరిగింది. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినూత్నంగా తయారు చేసినందుకు ప్రశంసలు ఉన్నాయి. అనేక ఇన్స్పైర్ అవార్డులతో పాటు, వివిధ అక్షర దీక్ష లాంటి ప్రోగ్రామ్స్ విజయవంతం చేసినందుకు గుర్తింపు, ప్రశంసా పత్రాలు ఉన్నవి. సామాజికంగా, విద్యాపరంగా విద్యార్థులకు సేవనందించడంలో సంతృప్తి ఉన్నది. కానీ ఇంతవరకు మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో గుర్తింపు నోచుకోని అసలు సిసలైన టీచర్స్ ఎందరో నాలాంటి వారు ఉన్నారు. అందరినీ ఒక ఫూటంగా కట్టలేము కానీ, ప్రభుత్వ గుర్తింపు ద్వారా అవార్డులు పొందిన నిజమైన టీచర్స్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రభుత్వం అవార్డులు ఇవ్వకపోయినా, మనస్సాక్షిగా అంకిత భా వంతో పని చేస్తున్న నా తోటి టీచర్స్ కు జై భీమ్! జై భారత్!!



బేతాళ సుదర్శనం
(సీనియర్ టీచర్)

## ఆంధ్రజ్యోతి విలేఖరి సత్యనారాయణ కుటుంబానికి లక్ష రూపాయలు అందచేసిన ఎమ్మెల్యే పర్వత



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఇటీవల గుండెపోటుతో మరణించిన ఏలేశ్వరం మండల ఆంధ్రజ్యోతి విలేఖరి సుంకర సత్యనారాయణ కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు.వారి ఇద్దరు పిల్లల చదువుకి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పర్వత లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ సత్యనారాయణ ఆంధ్రజ్యోతి విలేఖరిగా ప్రజా సమస్యలపై వార్తలు రాస్తూ నీతి,నిజాయితీ,విలువలతో పనిచేశారని గుర్తు చేశారు.వారి కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చినా నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే పర్వత భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు అడపా పార్థసారధి,చిక్కాల లక్ష్మణరావు,సుంకర రాంబాబులతో పాటు పలువురు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు

# స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి



మచిలీపట్నం కలెక్టరేట్ సెప్టెంబర్ 04 ప్రజాపాలన :మండల కేంద్రమైన కృత్తివెన్ను గ్రామానికి చెందిన నేంద్రు సత్యనారాయణ, అడబాల నాగేశ్వరరావు, గుడియాల లక్ష్మి తదితరులు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ లోని 181, 182 ప్లాట్లను కాలనీ వాసులు కమ్యూనిటీ హాలుగా నిర్ణయించుకున్నామని, ఆ ప్లాట్లను సీతనపల్లి విఆర్ఓ తమ్మినిడి నాగరాజు ఆక్రమించుకున్నారని, ఆ ప్లాట్లను ఖాళీ చేయించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. మచిలీపట్నం నగరం గొడుగుపేట కు చెందిన పెండ్యాల రఘు, జే. రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ డాక్టర్ జగన్ మోహన్ రావు వీధిలో ఘంటసాల వారి పాడుబడిన ఇంటి స్థలం వారసులు ఎవరు పట్టించుకోకపోవడంతో ఆ స్థలంలో నీరు నిలిచి, పిచ్చి మొక్కలు, గొంగళి పురుగులు, దోమలు, పాములు పెరిగి మలేరియా టైఫాయిడ్ వంటి జ్వరాల బారిన పడుతున్నామని, అక్కడి నుంచి మురికి నీరు తొలగించాలని తాము అనారోగ్యం పాలు కాకుండా కాపాడాలని కోరుతూ అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎంతో శ్రమకోర్చి వ్యయ ప్రయాసలతో జిల్లా కేంద్రానికి వస్తున్నారని స్పందన అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి సానుకూలంగా పరిష్కరించాలన్నారు.కోర్టు కేసుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండి సకాలంలో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని సూచించారు. ముఖ్యం గా పంచాయతీరాజ్, రెవెన్యూ, పురపాలక శాఖల్లో కోర్టు ధిక్కరణ కేసులు వచ్చి కలెక్టర్ను కోర్టుకు హాజరుకమ్మని ఆదేశాలు రావడం సరైనది కాదన్నారు. ఇకపై ఎవరు కూడా కోర్టు కేసుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా ఎప్పటికప్పుడు ప్రభుత్వ న్యాయవాదులతో సంప్రదించి కౌంటర్లను సకాలంలో దాఖలు చేయాలని, లేని పక్షంలో బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూసేకరణ, రీ సర్వే, స్థల నమోదు నిష్పత్తి, జగనన్న పాల వెల్లువ, గృహ నిర్మాణం, ఉపాధి హామీ, ప్రాధాన్యత భవనాల నిర్మాణం, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై క్రమంతప్పకుండా సమీక్షిస్తున్నారని అందుకు సంబంధించిన పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. విద్యాశాఖలో స్థల నమోదు నిష్పత్తి సర్వే కార్యక్రమాన్ని ఒక వారం రోజుల్లో పూర్తి చేయాలన్నారు ఆర్డీవోలు, తహసిల్దార్లు రెవెన్యూ శాఖ పరిధిలో మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేయాలన్నారు.రి సర్వే కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేసి సరిహద్దురాళ్ళను నాటాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రితో పామర్రు, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ నియోజకవర్గాల అభివృద్ధి సమీక్షా సమావేశాల్లో లేవనెత్తిన అంశాలపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే పంపాలన్నారు. త్వరలో గన్నవరం, పెనమలూరు, పెడన నియోజకవర్గాల సమీక్ష సమావేశాలు కూడా నిర్వహిస్తామన్నారు. జిల్లాలో కారుణ్య నియామకాలను చేపట్టేందుకు వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలను వెంటనే పంపించాలన్నారు. అనంతరం వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 8 వ తేదీన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని రూపొందించిన గోడపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి పి ఎస్ ఆర్ ప్రసాద్, ముడా విసి రాజ్యలక్ష్మి, డిఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డీఈవో తహేరా సుల్తానా, డి సి హెచ్ శ్రావణ్ కుమార్,సర్వే భూ రికార్డుల ఏడి రంగారావు, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు ఐసిడిఎస్ పిడి సువర్ణ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, ఉద్యాన అధికారి జే.జ్యోతి,ఐసీడీఎస్ పీడీ సువర్ణ, పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ్ కుమారి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ కుమారి కుమార్తె వివాహానికి హాజరైన ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ స్టేట్ కమిటీ



ఒంగోలు. సెప్టెంబర్ 4. ( ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తేళ్ల ప్రేమ కుమారి కుమార్తె వివాహానికి హాజరైన స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ స్టేట్ అధ్యక్షులు పి. ఏ. క్రిస్టఫర్ , స్టేట్ నెంబర్ నందిగం సుధీర్ బాబు, నరసరావుపేట ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ సెక్రెటరీ జాన్, మరియు వై శాంతి కుమార్, జొన్నలగడ్డ ప్రసాద్ , గెరట రావు ,రాజు . ఒంగోలులో సోమవారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలలో వధువు వరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ కార్యక్రమంలో పలువురు పెద్దలు బంధువులు పాల్గొన్నారు. వివాహానికి విచ్చేసిన పెద్దలకు బంధుమిత్రులకు పలనాడు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ కుమారి కృతజ్ఞతలు తెలిపారు.

## జగనన్నకు చెబుదాం.. కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తాం: పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి

పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 4 (ప్రజా పాలన ప్రతిని ధి.): కుటుంబ ఆర్థిక ఆస్తి తగాదాలు పొలం ఆర్థికపరమైన ఫిర్యాదులు అందాయని , ఆ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరిస్తామని పలనాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి తెలిపారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాల యంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన లిపల్నాడు జిల్లా ఎస్పీ వై. రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ .సోమవారం స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,పొలం,ఆర్థిక పరమైన మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. రాజుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని బలిజేపల్లి గ్రామానికి చెందిన మేరుగ హరిప్రసాద్ రెడ్డి అనునతను సుమారు ఒక సంవత్సరం క్రితం వీసా ప్రాసెసింగ్



చేయిస్తానని చెప్పిన ఒక వ్యక్తిని నమ్మి అతనికి నాలుగు లక్షల 38 వేల రూపాయలు ఇవ్వగా సదరు వ్యక్తి డబ్బులు తీసుకుని ప్రాసెసింగ్ చేయించకుండా డబ్బులు ఇవ్వకుండా మోసం చేశాడని అతనిపై చర్యలు తీసుకుని, తనకు న్యాయం చేయాలని ఎస్పీ కి ఫిర్యాదు చేశాడు. దుర్గి మండలం అడిగోప్పల గ్రామానికి చెందిన ఏకుల చిన్న మల్లారెడ్డి అనునతన్ని గుంటూరు జిల్లాలోని నాగార్జునసాగర్ రైట్ బ్రాంచ్ కెనాల్ ప్యాకేజీ యొక్క సబ్ కాంట్రాక్టర్ అయిన వ్యక్తి పార్ట్నర్ గా చేర్చుకుని 32 లక్షలు పెట్టుబడి పెట్టించి వాటికి వడ్డీ వేసి డబ్బులు ఇస్తానని చెప్పి డబ్బులు ఇవ్వకుండా మోసం చేసి ఇబ్బంది పెడుతున్నట్లు సదరు డబ్బులను ఇప్పించవలసిన దిగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. నరసరావుపేట పట్టణంలో నివసిస్తున్న కుంచపు ఏడుకొండలు అను వ్యక్తి సుమారు రెండు సంవత్సరాల క్రితం దుర్గి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు సుమారు 60 లక్షల రూపాయలు అప్పు ఇచ్చాడు. తరువాత ఆ డబ్బులను తిరిగి ఇవ్వమని ఏడుకొండలు అడుగగా సదరు వ్యక్తులు డబ్బులు ఇవ్వకుండా అతనిని తిట్టి కొట్టి ఇబ్బందులకు గురిచేసినారని తనకు న్యాయం చేయాలని ఎస్పీ కి ఫిర్యాదు చేశాడు. జగనన్నకి చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి,నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసిపెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. స్పందన కార్యక్రమంలో తమ సమస్యలు విన్నవించుకోవడానికి విచ్చేసిన ప్రజలకు లినరసరావుపేట పట్టణానికి చెందిన శీలం జయరామిరెడ్డి మరియు శీలం రామ సంజీవరెడ్డి వారి తండ్రిగారైన శీలం కోటిరెడ్డి జ్ఞాపకార్థం ఈ ఉచిత అన్నదాన కార్యక్రమానికి సహాయం అందించారు.

ఆర్గనైజర్లు బచ్చు వెంకట సత్యనారాయణ , పాల్వది. మధుసూదన్ రావు మరియు చిన్ని వెంకట శ్రీనివాస్ రావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి( అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర , ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు , క్రైమ్ అదనపు ఎస్పీ ఎస్.కె చంద్రశేఖర్ , ఏ ఆర్ డీఎస్పీ చిన్ని కృష్ణ , డి.ఎస్.పి రవిచంద్ర , సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కూల్చిన ఇళ్ళను వెంటనే పునరుద్ధరించాలి



పల్నాడు జిల్లా .నరసరావుపేట . సెప్టెంబర్ 4 (ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట పట్టణంలోని క్రిస్టియన్ పాలెం దగ్గర దళితుల ఇల్లు కూల్చడాన్ని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు తీవ్రంగా ఖండించారు.కూల్చిన ఇళ్ళను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ముందస్తుగా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఇళ్ళను కూల్చడం బాధాకరమన్నారు.ప్రభుత్వ భూమిలో చాలా కాలం నుండి ఇళ్ల నిర్మాణం చేసుకొని మాదిగ సామాజిక వర్గానికి చెందినవారు జీవిస్తున్నారని,ఇంటి పన్ను,కరెంట్ బిల్లు చెల్లించుకుంటూ జీవిస్తున్నారని అన్నారు.స్థానిక వైసిపి అనుచరులు రాత్రి సమయంలో వచ్చి తమ ఇళ్ళను కూల్చివేశారని బాధితులు స్వయంగా తనకు తెలిపారన్నారు.బాధితులలో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు.అధికార పార్టీకి చెందినవారు ఈ చర్యకు పాల్పడినట్లు బాధితులు చెప్తున్నారన్నారు.దీర్ఘకాలం నుండి ఇల్లు నిర్మించుకొని జీవిస్తున్న దళితులకు పట్టాలు ఇవ్వకపోగా ఇలా కూల్చడం సరైంది కాదన్నారు.సమస్య పై డా.చదలవాడ అరవింద బాబు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో జేసి శ్యామ్ ప్రసాద్ కి వివరించి వినతిపత్రం అందజేశారు.అధికారులు తక్షణమే స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొర్నేపాటి సంజీవ్ రావు,నరసింహ రావు,మడక ప్రసాద్,పచ్చవ కోటి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా ఆరోగ్యమిత్ర పురస్కారం...

ఏలూరు, సెప్టెంబర్ 04, ప్రజాపాలన ప్రతినిధి: వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ, ఆరోగ్య అసరా పథకాల అమల్లో భాగంగా వైద్యం కోసం వచ్చే ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు నిరంతరం ఆరోగ్యమిత్రగా అందించిన ఉత్తమ సేవలకు గాను ప్రతి నెల ఒకరికి రాష్ట్ర ప్రభుత్వం సేవా ఆరోగ్యమిత్ర పురస్కారాలను అందిస్తున్నదని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి చెప్పారు. స్థానిక గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఈ మేరకు జూలై నెలకు సంబంధించి ఏలూరు విజయ ఆసుపత్రిలో ఆరోగ్యమిత్రగా పనిచేస్తున్న చింతా రేవతిదేవికి నగదు పురస్కారం కింద రూ. 5 వేలు నగదుతోపాటు సర్టిఫికెట్ ను ఇంఛార్జి కలెక్టర్ లావణ్యవేణి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డా. ఐ. రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



నూజివీడు, సెప్టెంబర్ 03, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో జనసేన పార్టీ వ్యవస్థాపక అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం ఆదేశాల ప్రకారం నూజివీడు పట్టణంలోని రెల్లి పేట లో బర్మా ఫణి బాబు మరియు జనసేన యువ నాయకులు సందర్శించి, అభిమానులు, ప్రజల సమక్షంలో కేక్ కటింగ్ చేశారు. చాట్రాయి మండలంలో బర్మా ఫణి బాబు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి అవసరమైన వారికి మందులు, కళ్ళజోళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. నూజివీడు పట్టణం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి సత్రంలో భవన నిర్మాణ కార్మికులకు సహపంక్తి భోజనం ఏర్పాటుచేసి వారితో కలిసి బర్మా ఫణి బాబు భోజనం చేయడం జరిగింది.చాట్రాయి మండలంలోని వికలాంగులకు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా బర్మా ఫణి బాబు ఆర్థిక సహాయాన్ని అందించారు.ముసునూరు, చాట్రాయి, నూజివీడు, ఆగిరిపల్లి మండలాలలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో విద్యార్థులకు బర్మా ఫణి బాబు పుస్తకాలను స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జనసేన పార్టీ నూజివీడు నియోజకవర్గ నేత బర్మా ఫణి బాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఎవరైనా పుట్టిన రోజు వేడుకలు చేసుకోవడం అంటే వారి కుటుంబం వారి సన్నిహితులు స్నేహితులు బంధువుల సమక్షంలో గొప్పగా చేసుకుని వేడుకలు జరుపుకోవాలని పరిపాటి అని అన్నారు. ఈ అనైతిక విరుద్ధంగా విలక్షనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన పుట్టినరోజును పేదల సమక్షంలో, వారికి ఉపయోగపడే రీతిలో నిర్వహించాలని పార్టీ శ్రేణులను ఆదేశించడం జరిగిందన్నారు. అనునిత్యం పవన్ కళ్యాణ్ పేదల అభ్యున్నతి, ఆర్థిక అభివృద్ధి కోసం కృషి చేస్తారని తెలిపారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను తాను ఎంతో సమీపం నుంచి చూశానని గొప్ప విలక్షణమైన నాయకుడిగా రాష్ట్రంలో ఎదగడం ఖాయమన్నారు. కల్మషం లేని, అవినీతిరహిత నాయకుడంటే అందుకు చక్కని చిరునామాగా పవన్ కళ్యాణ్ పేరు గర్వంగా తెలుగు వాళ్ళు చెప్పుకుంటారని తెలిపారు. ఇంత గొప్ప నాయకుడైన పవన్ కళ్యాణ్ ను అనుసరించగలగడం తమ పూర్వజన్మ సుకృతంగా బర్మా ఫణి బాబు తన అంతరంగాన్ని ఆవిష్కరించారు. బర్మా ఫణి బాబు మాట్లాడుతున్నంత సేపు అభిమానులు, జనసేన కార్యకర్తలు కరతాళధ్వనులు చేస్తూనే ఉన్నారు.ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ జనసేన నాయకులు ఏనుగుల వెంకటేశ్వరరావు, ముత్యాల కామేష్, సూరిశెట్టి శివ, తోట వెంకట్రావు, ఏనుగుల చక్రి, పాశం నాగబాబు, ఇంటూరి చంటి, గొల్లపల్లి శ్రీకాంత్, యాదాల వెంకటేశ్వరరావు, చాట్రాయి జనసైనికులు తుమ్మల జగన్, వలసపల్లి రామకృష్ణ, దుర్గప్రసాద్, రాంబాబు,కడియం శ్రీను, సిద్దిక్ , వీర మహిళలు ఇనగంటి నాగమణి తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా మట్టి నా దేశం కార్యక్రమంలో సుజనా చౌదరి



నందిగామ సెప్టెంబర్ 4 ప్రజా పాలనప్రతినిధి నియోజ కవర్గంలోని వీరులపాడు మండలం పొన్నవరం గ్రా మం నందు సోమవారం మాజీ కేంద్ర మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు వై. సుజనా చౌదరి దేశవ్యాప్తంగా జరుగుతున్నటువంటి నా దేశంనా మట్టి కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు పొన్నవరం గ్రామంలో ప్రతి ఇంట మహిళలు వచ్చి మట్టినిసమర్పించారు.ఈ మట్టిని 15 రోజులు అన్ని గ్రామాల నుండి సేకరించిన తర్వాతఢిల్లీలో భారతదేశం యొక్క గొప్ప చారిత్రకత ను ప్రజలకు చెప్పి అమృతవనం మట్టితో మొక్కలు నాటే కార్యక్రమంచేపడతారు 75 సంవత్సరాల ఆజా దిక అమృత మహోత్సవాలలో భాగంగాభారతదేశం లో దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించు కుంటూ ఈ మట్టితో అమృతవనంలో మొక్కలు నాటే కార్యక్రమాలు ప్రధానమంత్రి నిర్వహించడం జరుగు తుందని రాబోయే రోజుల్లో భారతదేశం యొక్క చరిత్రను ప్రపంచ స్థాయి గర్వించే పనులు చేపట్టాలని ప్రధానమంత్రిపిలుపుమేరకు ఈ కార్యక్రమాలు నిర్వ హించడం జరిగిందని సుజనా చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతా రామయ్య. మండల అధ్యక్షుడు సుబ్బారావు. జిల్లా ఉపాధ్యక్షుడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రాజుగారు బాపట్ల జిల్లా ఇన్చార్జి అడ్డూరి శ్రీరామ్ జి ల్లా ప్రధాన కార్యదర్శి బోగవల్లి శ్రీధర్ .జిల్లా ప్రధాన కా ర్యదర్శి బోగవల్లి శ్రీధర్. గుత్తా శివ సుబ్రహ్మణ్యం. కే దార్నాథ్ శర్మ జిల్లా కార్యదర్శి బోనం రామిరెడ్డి.వీర మాచినేని కిరణ్. మునగంటి కామేశ్వరరావు. రావూరి రమేష్. ముఖపాటి నరసింహారావు. జోగేశ్వరరావు చ లమాల కృష్ణ. పిట్టల శ్రీదేవి. జిల్లా ఎస్సీ మోర్చా కార్య దర్శి మీరయ్య. గోటిక అప్పారెడ్డి. వీసం రాఘవ. ఎస్ కే సుభాని. పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పరగటిచర్ల గ్రామంలో ఘనంగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం



పల్నాడు జిల్లా. నరసరావుపేట రూరల్. సెప్టెంబర్ 4.( ప్రజాపాలన ప్రతినిధి): రొంపిచర్ల మండలం పరగటిచర్ల గ్రామంలో ఘనంగా మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి కార్యక్రమం గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మూర్తీభవించిన మానవత్వం రాజకీయ నాయకుడు వైయస్ రాజశేఖర రెడ్డి వ్యవసాయానికి పునరుజ్జీవం పోసిన రైతు బాంధవుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి . అట్టడుగు వర్గాలు ఉన్నత చదువులు చదవాలని..ఫీజు రీయింబర్స్మెంట్ కు శ్రీకారం చుట్టిన విద్యా ప్రదాత వైయస్ రాజశేఖరరెడ్డి .దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ లో వైఎస్ఆర్ నేతృత్వంలో సంక్షేమ పాలన సాగిందని అన్నారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాల అమలుతో పేదల జీవితాల్లో వెలుగులు వచ్చాయని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు భౌతికంగా లేకపోయినప్పటికీ సంక్షేమ పథకాల రూపంలో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. ప్రజల గుండెల్లో చిరంజీవిగా చిరస్థాయిలో నిలిచిపోయిన గొప్ప మనసున్న నాయకుడు వైయస్ రాజశేఖరరెడ్డి వైయస్సార్ అడుగుజాడల్లో నడుస్తూ ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం పరగటిచర్ల గ్రామంలో గుడిపుడి అప్పారావు ని టిడిపి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి గ్రామ పెద్దలతో కలిసి పార్టీలోకి చేరారు. అనంతరం పరగటిచర్ల గ్రామంలో నిర్వహించిన భారీ అన్నదానం కార్యక్రమాన్ని నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పరగటిచర్ల గ్రామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళలపై అమానుషంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సీపీఐ ఎంఎల్ వినోద్ మిశ్రా పార్టీ డిమాండ్




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం, జె.అన్నవరం గ్రామంలో అసైన్డ్ భూమి సర్వే నిమిత్తం వెళ్లిన ఇద్దరు దళిత మహిళలను కొట్టి రేప్ చేసిచంపుతామని బెదిరించి పారిపోయిన వలస భూస్వామి మాగేటి జగన్మోహన్రావు అనుచరులైన గుగ్గిలపు కృష్ణ, కొప్పిశెట్టి సత్తిబాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సిపిఐ(ఎంఎల్) వినోద్ మిశ్రా పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు ఆధ్వర్యంలో దళితులు భారీ ర్యాలీతో నిరసనగా వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ కె.ప్రసాద్ కి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేశ్వరరావు,గండేటి నాగమణిలు మాట్లాడుతూజె.అన్నవరం రెవెన్యూ పరిధిలో మొత్తం 9 ఎకరాల 09 సెంట్ల అసైన్డ్ భూమిలో సాగులో ఉన్న 36 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులస్తులని హైకోర్టు ఆదేశాలతో సర్వే నిమిత్తం రెవెన్యూ అధికారులు పిలవగాపొలంలోకి వెళ్లిన దళిత మహిళలైన మిరప లక్ష్మీ,పాకా వెంకటలక్ష్మిలని దారిలో అడ్డగించి గుగ్గిలపుకృష్ణ,కొప్పిశెట్టి సత్తిబాబులు అసభ్య పదజాలంతో దూషించి,రేప్ చేసి చంపితే నీకు దిక్కు ఎవరంటూ జాకెట్ పట్టుకుని లాగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇద్దరు దళిత మహిళలను కులం పేరుతో దూషించి కొట్టిన గుగ్గిలపు కృష్ణ,కొప్పిశెట్టి సత్తిబాబులపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేసి నిరాహారదీక్ష చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మసిరపు రాజారావు,కందుల ప్రసాద్,నాగులపల్లి అర్జునుడు, మాడెం బాబి,వల్లి కొండయ్య, మహిళా సంఘం నాయకులు ఎద్దు బుజ్జమ్మ, జిగటాపు గంగ, గుడాల సీతమ్మ, పాకా లోవబాబు ఎద్దు అర్జునుడు,వాసా మసలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 3,4,6 వార్డుల్లో సమస్యలని పరిష్కరించండి: మహాప్రభో



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 3,4,6 వార్డులో గల సమస్యలు పరిష్కరించండి అంటూ నాలుగో వార్డ్ కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ,ఆరవ వార్డు కౌన్సిలర్ కోనాల వెంకటరమణ ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ 3,4,6వ వార్డులో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని వర్షం వస్తే మోకాలు లోతు వరకు నీటిలో నుండి ప్రజలు నడవాల్సి వస్తుందని ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని,సీసీ రోడ్డు టెండర్లు వేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు మొదలు పెట్టలేదని ఇప్పటికైనా పనులు ప్రారంభించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా 14వ వార్డ్ కౌన్సిలర్ మూది నారాయణస్వామి మాట్లాడుతూ సిసి రోడ్ల టెండర్లు వేసి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యండగుండి నాగబాబు,పెంద్ర శ్రీను,వైభోగుల సుబ్బారావు, జొన్నాడ వీరబాబు, నీలి త్రిమూర్తులు, బెల్లానీ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు: అంబటి రాంబాబు





సత్తెనపల్లి : ప్రజాపాలన : రెవిన్యూ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. సోమవారం సత్తెనపల్లి లో సుమారు కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన తహసీల్దార్, స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ శివ శంకర్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, పక్కాల సూరిబాబు, రెవెన్యూ అధికారులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి అంబటి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం భూములు రి-సర్వే కార్యక్రమం చేపట్టిందని తద్వారా గట్టుల వద్ద గొడవలు నివారణ, మరియు సరైన ధృవ హక్కు పత్రాలు అందించడం జరిగింది అన్నారు. అంతేకాకుండా అసైన్మెంట్ ల్యాండ్లకు శాశ్వత పరిష్కారం అందించి వాటిని అవసరమైతే అమ్ముకునే విధంగా హక్కులు కల్పించడం జరిగిందని కొనియాడారు. రీ-సర్వే ప్రక్రియ అనేది చాలా శ్రమతో కూడుకునిందని అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయంతో చుక్కల భూములు కూడా పరిష్కారం లభించింది అన్నారు. పేద ప్రజానీకానికి న్యాయం చేయడమే ప్రభుత్వ దృఢ సంకల్పం అని తెలిపారు. కార్యాలయము అభివృద్ధితోపాటు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ట్రెజరీ భవనాన్ని కూడా పునర్ నిర్మిస్తామని ఆయన తెలిపారు. వీలైనంతవరకు రెవెన్యూ సంబంధిత విషయాలు రాజకీయ నాయకుల వద్దకు రాకుండా సమస్యలు మండల కార్యాలయంలోనే పరిష్కారం అయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. గత పాలకులు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని తొలగించామని ప్రతిపక్షాలు ఆందోళన చేశాయని... అభివృద్ధి పనులు నేపథ్యంలో పక్కన పెట్టామని ఈ భవన నిర్మాణం పూర్తి కాగానే దాని తిరిగి ఏర్పాటు చేశామని వచ్చి గమనించుకోవాలన్నారు. కక్షపురిత రాజకీయాలకు తావు లేదన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖలో అనేక సవరణలు తీసుకువచ్చింది అన్నారు. 20 సంవత్సరాల క్రితం అసైన్డ్ ల్యాండ్ విషయంలో ప్రభుత్వం ఆర్డినెన్సు తీసుకొచ్చిందని త్వరలో నియమ నిబంధనలతో చట్టం రూపొందించడం జరుగుతుందన్నారు. అసైన్డ్ భూములు కలిగిన వారు అవసరం ఉంటేనే భూములను నమ్ముకోవాలని అంతేగాని చిన్నాచితక ఖర్చులు కోసం అమ్ముకోవద్దని ఆయన హితవు పలికారు. భూములు కలిగి ఉండడం అనేది ఆత్మగౌరవానికి చిహ్నం అన్నారు. 22 అడంగల్ లో అన్ని సమస్యలు తొలగించామన్నారు. రైతుల సమస్యలను ముందుండి పరిష్కరిస్తామన్నారు. మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయిలో అయినా సరే గారులు అందుబాటులో ఉండి తక్షణ పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి , గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజ నారాయణ , పక్కాల సూరిబాబు , రెవెన్యూ అధికారులు తదితరులు ప్రసంగించారు. మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, ఎంపీపీ ఎలవర్తిపాటి షేక్ జై బూన్ వి, జడ్పిటిసి సభ్యులు సంకటి నాగేశ్వరమ్మ, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ నాగూర్ మీరాన్ , కోటేశ్వరావు నాయక్ , వైయస్సార్సీపి పట్టణ మండల కన్వీనర్లు సహారా మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, రెవెన్యూ డివిజన్ అధికారి రాజకుమారి, మండల రెవెన్యూ అధికారిసురేష్, పురపాలక సంస్థ కమిషనర్ షమీమ్, ఇతర అధికారులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధరలు తగ్గించాలని సీపీఎం అద్వర్యంలో ఎమ్ ఆర్ ఓ ఆఫీస్ వద్ద ధర్నా




బద్వేల్, ప్రజాపాలన ప్రతినిధి : కార్పొరేట్ల దోపిడీ, పాలకుల అవినీతి అరికడితే విద్యుత్తును చౌకగా అందించవచ్చని, బియ్యం మొదలు కూరగాయల వరకు ధరలన్నీ పెరుగుతున్నా ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహిస్తున్నాయి పట్టణ కార్యదర్శి శ్రీను అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ గ్యాస్ సిలిండర్ 200రూపాయలు తగ్గించి మహిళ ఎడల మోడీ కపటప్రేమ ప్రదర్శిస్తున్నారని,సబ్సిడీలకు కోత బెట్టి సిలిండర్ ఎనిమిది వందల రూపాయలు ధర పెంచి లక్షలాది కోట్ల రూపాయలు భారం మోపి నేడు ధర కొద్దిగా తగ్గించి ప్రజలను వంచిస్తున్నారని,ప్రజా ఆందోళన ఒత్తిడి మేరకు ప్రభుత్వం గాస్ ధర కొద్ది మేర కైనా తగ్గించక తప్పలేదని,వంటగ్యాస్ ను 400 రూపాయలకు తగ్గించి , ఇప్పటివరకు రద్దు చేసిన సబ్సిడీ మొత్తాన్ని ప్రజలఖాతాల్లో జమ చేసి తన చిత్తశుద్ధినీ రుజువుచేసుకోవాలని అన్నారు.వంద రోజుల్లో ధరలు తగ్గిస్తానని 2014లో హామీ ఇచ్చిన బిజెపి ,మోడీ నమ్మకద్రోహం చేశారని, అదానీ,అంబానీ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం ధరలు పెంచి దేశ ప్రజలను బలి చేశారు. దేశాన్ని అప్పుల ఊబిలో దించారు.కార్పొరేట్లకు వూడిగం చేస్తూ సంస్కరణల పేరుతోప్రజల నడ్డి విరుస్తున్నారని, వైసిపి సర్కార్ పేదల ప్రభుత్వంగా చెబుతూ ధరలు పన్నులు పెంచి ప్రజల గొంతు కోస్తున్నదన్నారు.ప్రజాపంపిణీ వ్యవస్థని ఉద్దేశ పూర్వకంగా దెబ్బ తీస్తున్నారు.మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని వూరించి ఉన్న ఉపాధికే ఎసరు పెట్టారు, యువత భవిష్యత్తును అంధకారం చేశారని, జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి జగన్ యువతను వంచించారు, ఖాళీ పోస్టుల భర్తీ చేయకుండా యువతను దగా చేశారని,చంద్రబాబు దేశాన్ని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినమోడీకి భజన చేయటం సిగ్గుచేటని,హోదాపై విభేదించానని చెబుతున్న చంద్రబాబునాలుగేళ్లలో హోదాపై నోరు మెదపలేదని,సిపిఎం ధరలు, నిరుద్యోగంపై దేశవ్యాప్త ఆందోళన సాగిస్తోంది. సెప్టెంబర్ 4వ తేదీన ప్రభుత్వ కార్యాలయాల వద్దధర్నాలు నిర్వహించి నిరసన తెలుపుతాం, ప్రజలందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు..

## అంబేద్కర్ జ్యోతిరావు పూలే కాన్షీరాం ఆశయాల సాధన కొరకు పని చేయండి: బిఎస్ఎఫ్



నందిగామ సెప్టెంబర్ 4 ప్రజాపాలన ప్రతినిధిబహుజ న స్టూడెంట్ ఫెడరేషన్ (బి. ఎస్. ఎఫ్ ) నియోజకవర్గ ముఖ్య కార్యవర్గ సమావేశం జానకి రామయ్య కాలనీ లో నియోజకవర్గ అధ్యక్షులు ఉలవలపూడి అమర్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం లో ముఖ్య అతి థి బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మార్కపూడి రాహు ల్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మా పూలే, డా. అంబే ద్కర్, మాన్యశ్రీ కాన్షిరాం ఆశయాల సాధన కొరకు బి. ఎస్. ఎఫ్ పనిచేస్తుందని అన్నారుఅదే క్రమంలో- వి ద్యావ్యాపారీకరణ,కేంద్రీకరణ, ప్రైవేటీకరణను వ్య తిరే కిస్తుందిని, విద్యారంగ పరిరక్షణ,శాస్త్రీయ విద్యా విధానం,విద్యాహక్కు చట్టం అమలు,యూనివర్సిటీ గ్రాంట్స్ పెంపు,సంక్షేమ హాస్టల్స్ మౌళిక సదుపాయా లు,అద్దె భవనాల స్థానంలో సొంత భవనం నిర్మాణా నికై,స్కూల్స్లో మంచినీరు, మరుగుదొడ్లు,అదనపు గదుల ఏర్పాటు సాధనకై,ఎయిడెడ్ స్కూల్స్,కాలేజీల పరిరక్షణకై, స్కాలర్షిప్స్,ఫీజు రియంబర్స్మెంట్ విడుద లకై అనేక పోరాటాలు చేసేందుకు బి ఎస్ ఎఫ్ నాయ కులు సిద్ధంగా ఉండాలని అన్నారు.ఈ విద్యా సంవ త్సరం ప్రారంభంలో పెండింగ్ లో ఉన్నా పాఠ్యపుస్తకా లు వెంటనే విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాల, మున్సిపల్ పాఠశాలల్లో నాడు - నేడు పనులు ప్రారం భించాలని,3,4,5 తరగతుల విలీనంఆపాలని,సం క్షే మ హాస్టల్స్లో మౌళిక సదుపాయాల కల్పన చేయాల నీ ,నాణ్యమైన ఆహార పదార్థాలు పంపిణీ చేయా లని,. విద్యాదీవెన,వసతిదీవెన అమలు చేయాలని ,డిగ్రీలో తెలుగు మీడియం యథావిధిగా కొనసాగిం చాలని,అర్హులైన ప్రతి ఒక్కరికీ అమ్మఒడి పథకం అ మలు చేయాలని,పెండింగ్లో వున్న పిజి విద్యార్థుల ఫీ జుల బకాయిలు విడుదల చేయాలనీ డిమాండ్ చే శారుఈ కార్యక్రమంలో బి ఎస్ ఎఫ్ నియోజకవర్గం నాయకులు అభిషేక్,జెరరిపోతుల యలమంద, కోట అజయ్,భవాని నాగశేషు, బి గోపి, ఎం. గణేష్ తదిత రులు పాల్గొన్నారు

## విద్యుత్ చార్జీలు తగ్గించకుంటే ఉద్యమం తప్పదు




నందిగామ సెప్టెంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి పట్టణ పరిధిలోని ఇటీవల కాలంలో ప్రభుత్వం పెంచిన అనేక రకాలైన చార్జీలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ సెంటర్ నందు ధర్నా నిర్వహించారు పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిం చాలని లేదంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరిం చారుఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి కె. గోపా ల్ మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, విద్యుత్ చార్జీ లు నిరుద్యోగానికి వ్యతిరేకంగా ధర్నానిర్వహిస్తున్నా మన్నారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కమిటీ స భ్యులు సయ్యద్ ఖాసిం, వి.రవిశేఖర్, కరి వెంకటేశ్వ రరావు,శ్రీ నివాస్ ,జంగా దమోదర్ ,బి.లాజర్ ,పుల్ల య్య, నారాయణ ,కోటి. పాల్గొన్నారు.

## ఆర్టీసీ టైరు బరస్ట్.. తప్పిన పెను ప్రమాదం




గోకవరం సెప్టెంబర్ 4. ప్రజా పాలన: ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సు ముందు చక్రం బరస్ట్ కావడంతో ప్రయాణికులకు తప్పిన పెనుముప్పు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గోకవరం ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు లో ప్రయాణికులు సుమారు 50 మంది ఉన్నారు. రాజమండ్రి నుండి గోకవరం వస్తున్న ఆర్టీసీ బస్సు మార్గమధ్యలో ఆర్ ఆర్ కాలనీ వద్ద బస్సు ముందు టైరు పేలిపోవడంతో ఆర్టీసీ బస్సు రోడ్డు పక్కకు ఒరిగిపోయింది. ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంగా బస్సును అదుపులోకి తీసుకుని ఏ పక్కకు పోకుండా ఎవరిని గుద్దకుండా బస్సును నిలుపుదల చేశాడు. దీంతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు ఈరోజు తమకు పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. కాలం చెల్లిన బస్సులను గోకవరం డిపో యాజమాన్యం తిప్పడంవలనే ఇటువంటి ప్రమాదాల సంభవిస్తున్నాయని దీనిపై అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకొని కండిషన్ లో ఉన్న బస్సులు నడపాలని ప్రయాణికులు ఆర్టీసీ యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాకినాడ జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ మెంబర్ గా నియమితులైన మా జగ్గంపేట ఆడపడుచు ఒమ్మి బిందుమాధవి రఘురామ్ కి ఘన సత్కారం



జగ్గంపేట ప్రజా పాలన ప్రతి నిధి :కాకినాడ జిల్లా స్థాయి సివిల్ సప్లైస్ విజిలెన్స్ కమిటీ మెంబర్ గా జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందు మాధవీ రఘురామ్ ని నియమిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా ఉత్తర్వులు జారీ చేశారు, జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా పరిషత్ చైర్మన్ కో.చైర్మన్ గా, జాయింట్ కలెక్టర్ వైస్ చైర్మన్ గా ఉన్న ఈ కమిటీలో జగ్గంపేట మా ఒమ్మి బిందుమాధవి రఘురామ్ గారికి అరుదైన గౌరవం దక్కిన సంతోషం లో ఆత్మీయ అభిమానులు అందరం సిరు సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు తెలుయజేయడం జరిగింది....

## ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా కొండపల్లి చిన్న సుబ్బారావు



కడప, ప్రజాపాలన ప్రతినిధి: జిల్లాలోని బద్వేల్ ఆర్యవైశ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో ఇటీవల యోగి వేమన విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఎంపికైన కొండపల్లి చిన్న సుబ్బారావుకు సన్మానం బద్వేల్ పట్టణంలో ఉన్నటువంటి ఆర్యవైశ్య మహిళా మండలి వారి ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ చింతకుంట్ల ధనలక్ష్మి, సెక్రటరీ ఎం ధనలక్ష్మి, స్టేట్ వైట్ ప్రెసిడెంట్ కొండపల్లి దేవి ఆధ్వర్యంలో మహిళా మండలి వారిచే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన జీవిత కాలంలో ఎన్నో సామాజిక సేవలను ప్రజలకు అందించడం వలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారి సేవలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం చాలా సంతోషకరమని కొనియాడారు, కొండపల్లి చిన్న సుబ్బారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వాగమల్ల రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట సాయి కృష్ణ, పతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు . విద్యార్థిని విద్యార్థులకు తనకు పరిధి మేరకు ఒక్కరికి నా వంతు కృషి చేస్తానని అన్నారు యూనివర్సిటీని కి అభివృద్ధి చెందడానికి నావంతు కష్టపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు

## తొండపిలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అంబటి



ముప్పాళ్ళ ప్రజాపాలన ప్రతినిధి:మండల పరిధిలోని తొండపి గ్రామంలో బిసి వర్గాల ఆధ్వర్యంలో నిర్మించుకుంటున్న కోదండ రామాలయం నిర్మాణానికి రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు, మాజీ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, పక్కాల సూరిబాబు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానికులు సమిష్టిగా నిర్మించుకుంటున్న ఈ ఆలయం త్వరితగతిన పూర్తి కావాలని నాయకులు ఆకాంక్షించారు. అనంతరం అతిధులను గ్రామస్తులు భారీ ర్యాలీతో ఊరేగించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు తదితరులు ఉన్నారు

## హాస్టల్ విద్యార్థులకు నీటి కష్టాలు పట్టించుకోని అధికారులు



ఆస్పరి ప్రజాపాలన ప్రతినిధి : బహుజన సమాజ్ పార్టీ ఆస్పరి మండల అధ్యక్షుడు కొమ్మ రమేష్ మండిపడ్డారు స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంలో తాగడానికి ఇతర అవసరాల నిమిత్తం విద్యార్థులకు నీరు అందడం లేదని ఆయన వాపోయారు ఈరోజు ఉదయం స్థానిక గాంధీ పార్క్ నందు ఉన్నటువంటి పబ్లిక్ కొళాయి దగ్గరకు వచ్చి పిల్లలు ఇలా అవస్థలకు గురవుతున్నారని దేశ భవిష్యత్తుకు యువతే ప్రధానమని కేంద్రంలో ప్రధానమంత్రి రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందుకనే ఈరోజు విద్యార్థులు ఆరుబయట నీటి అవస్థలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు వెంటనే దీనిపై తగిన చర్యలు తీసుకోకుంటే స్థానిక ఎంఈఓ వార్డెన్లపై చర్యలు తీసుకొని విధంగా ఉద్యమం చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ ఆస్పరి మండల అధ్యక్షుడు కొమ్మ రమేష్ అన్నారు విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారుల విఫలమయ్యాడు అనడానికి విద్యార్థులు బకెట్లు పట్టుకొని ఇలా వీధి వెంబడ తిరగడమే నిదర్శమని ఆయన తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థలో పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాపాలన, స్పెషల్ కరస్పాండెంట్: ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతుల మరియు వయోవృద్ధుల సహాయ సంస్థకు చెందిన బ్రెయిలీ ప్రెస్, గుంటూరు నందు అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన మెషిన్ ఆపరేటర్ మరియు అటెండరు పోస్టులకు 18-42 మధ్య వయస్సు కలిగిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనది. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం వయస్సు సడలింపు వర్తించును. అర్హతలు కలిగిన వారు తమ బయోడేటా వివరములు, విద్యార్హతలు మరియు అనుభవము యొక్క సర్టిఫికెట్ పత్రాలను జతపరచి 11-09-2023 లోపు పూర్తి చేసిన దరఖాస్తులను ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ, డోర్ నెం. 74-14-2, రాజనరేంద్ర బిల్డింగ్ మొదటి అంతస్తు, యనమలకుదురు రోడ్, కృష్ణనగర్, విజయవాడ - 520 007 చిరునామాకు స్వయంగా/పోస్టు ద్వారా పంపవలెనని మేనేజింగ్ డైరెక్టర్ రాధాకృష్ణ తెలిపారు. పూర్తి వివరములకు www.apdascac.ap.gov.in వెబ్ సైట్ నందు వీక్షించగలరు.

## వెంపాడ శ్రీనివాస్ రెడ్డికి దక్కిన అరుదైన అవార్డ్ అందిస్తున్న క్రికెట్ ప్లేయర్ హర్భజన్ సింగ్




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 4: విశాఖపట్నం జిల్లా తగరపువలస వేంపాడ వెల్ఫేర్ సొసైటీ వెంపాడ శ్రీనివాసరెడ్డి సేవలను గుర్తించి ముంబాయి కి చెందిన టైమ్స్ అఫ్ లాడ్ ప్రవేట్ లిమిటెడ్ కంపెని వారు ఇన్స్పైరింగ్ లీడర్స్ అవార్డ్ 2023 బాగంగా ముంబాయిలో గల హొటల్ హాలిడే ఇన్ లో జరిగిన కార్యక్రమంలో ఇండియాలో అన్ని రాష్ట్రాల్లో వివిధ రంగాల్లో ప్రముఖ ఇండియా క్రికెట్ ప్లేయర్ హర్బజన్ సింగ్ గారు చేతులు మీదుగా మన తగరపువలస నిత్యసేవకులు డా. వెంపాడ శ్రీనివానరెడ్డికి బెస్ట్ షోసల్ యాక్టివిస్ట్ గా అవార్డును కైవసం చేసుకున్నారు వెంపాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు ఈ అవార్డు వలన తనకు ఇంకా సేవలు చేసే బాధ్యత ఇంకా పెరిగింది అని తెలియజేశారు .దేశంలో ఎంతో మంది కి వివిధ రంగాలలో అందుకున్న వారితో సమానంగా ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది అని తెలియజేశారు ఈ అవార్డు రావడానికి సేవాపరంగా ప్రత్యేక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతీ ఒక్కరికి ప్రేమాభిమానాలు తెలియజేస్తు మీ అందరు ఆశీస్సులు ఉంటే ఇంకా సేవలు చేస్తాను అని వినయపూర్వకంగా తెలియజేసుకుంటున్నాను అదే విధంగా నన్ను కన్న తల్లి తండ్రులు నన్ను పలువురి సేయస్సు కోసమే నాకు జన్మించారు వారి ఇరువురికి నా పాదాభివందనం నన్ను వెనక్కుండి ప్రోత్సహిస్తున్న నా సతీమణికి అలాగే నాలనే మరెన్నో సేవలు చేస్తున్న వారికి ఈ వెంపాడ వెల్ఫేర్ సొసైటి కుటుంబ సభ్యులకు %దీచీఔ% కుటుంబ సభ్యులకు అవార్డును అంకితం చేస్తున్న ప్రతీ సేవా కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్న ప్రింట్ మీడియా కుటుంబ సభ్యులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా కుటుంబ సభ్యులు అందరికి పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు

## హై రిస్క్ వారు బయబడల్సిన అవసరం లేదు




దాచేపల్లి ప్రజాపాలన: దాచేపల్లి మండలం ముత్యాలంపాడు గ్రామము నందలి స్థానిక రైతుభరోసా కేంద్రం నందు నందు ఏ పి యస్ ఏ సి యస్ వారి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ కార్యక్రమం లో భాగంగా గ్రామస్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ లింక్ వర్కర్స్ స్కీమ్ గుంటూరు జిల్లా లో 100 గ్రామాల యందు జరుగుచున్నది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోనల్ సూపర్వైజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ లింక్ వర్కర్ స్కీమ్ దాచేపల్లి మండలం ముత్యలంపాడు గ్రామము లో హెచ్ ఐ వి ఎయిడ్స్. గురించి పనిచేస్తున్నామని, మన గ్రామంలో ఉన్న హై రిస్క్ గ్రూప్ వారిని గుర్తించి వారికి హెచ్ ఐ వి ఎలా వస్తుంది, ఎలా రాదు అనే అంశాలు గురించి, టి బి గురించి, సుఖవ్యాధులు గురించి, హెచ్ .ఐ.వి పరీక్ష ప్రాముఖ్యత గురించి పనిచేస్తామని తెలిపినారు . ఈ కార్యక్రమం గురించి పంచాయతీ సర్పంచి నేమలికొండ వెంకటాచారి మాట్లాడుతూ హెచ్ ఐ వి వచ్చిందని జనం భయపడవలసిన పనిలేదు అనీ, వీరు మంచిభోజనం తీసుకుంటూ ఏ అర్ టి మందులు వాడాలి అని, ఏ అర్ టి మందులు అస్సలు ఆపకూడదని సూచనలు చేశారు . ఈకార్యక్రమాన్నిఉద్దేశించి యమ్.యల్ .హెచ్ .పి వనితా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎయిడ్స్ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. హైరిస్క్ వర్గాల వారికి ప్రీ-ఎక్స్పోజర్ ప్రొఫైలాక్సిస్ (ప్రెప్) ఔషధాలు అందజేస్తోంది కండోమ్ వినియోగంలో పొరపాట్లు, ఇతర సురక్షితం కాని శృంగారం వల్ల కలిగే ఎయిడ్స్ వ్యాప్తిని ఈ మాత్రలు నిరోధిస్తాయని తెలియజేశారు, ఈకార్యక్రమాన్ని ఉద్దేశించ పంచాయతీ ఎ.యన్.యమ్ ఎం శివమ్మ మాట్లాడుతూ యచ్ .ఐ వి, క్షయ వ్యాధి మరియు సుఖ వ్యాధుల గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నవారు మాకు తెలియజేసినట్లు అయితే సంబంధిత అధికారుల ద్వారా పరీక్షలు నిర్వహించి మందులు ఇప్పిస్తామని తెలియజేసినారు ఈకార్యక్రమానికి ఎ.యన్.యమ్, సచివాలయసిబ్బంది,వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్స్, లింక్ వర్కర్ షహనాజ్ ,ఆశా కార్యకర్తలు, డ్వాక్రా యాని మేటర్లు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కిడ్డీస్ స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూళ్లుపై విచారణ జరపాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి డివిజన్ సబ్ కలెక్టర్ ఆఫీసులో ప్రజా స్పందనలు లో ఏ ఓ గారికి ఆర్ యు యస్ యఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యములో వినతి పత్రం ఇవ్వడం జరిగింది . జిల్లా అధ్యక్షులు రఘునాథ్ మాట్లాడుతూ లెక్కలెనంత ఫిజులు వసూళ్లు చేస్తున్నారు ఆదోని పట్టణంలో కిడ్డీస్ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నియమాలు పక్కకు నెట్టేసి ఇష్టానుసారంగా ఫీజుల వ్యాపారం చేస్తున్నారు విద్య అధికారులు మాత్రం పట్టించుకోకున్నారు చాల సార్లు వినతి పత్రాల రూపంలో విన్నవించిన లాభం లేకుండా పోయింది అలాగే తరగతులు ప్రభుత్వ సెలువు దీనాల్లో కూడా నిర్వహిస్తున్నారు టైమ్ అనేది పాటించడం లేదు ప్రభుత్వ నియమాలను ఒక్కటి అంటే ఒక్కటి కూడా పాటించడం లేదు ప్రభుత్వాము మాత్రం చూస్తూ ఉండి పోతుంది తప్ప. అరికట్టలేక పోతుంది కాబట్టి ఇలాంటి అక్రమాలకు ప్రవేట్ స్కూల్స్ యాజమాన్యానకి అవకాశం ఇస్తే అద్దు అదుపు లేకుండా ఫీజులు వసూళ్లు చేయడం జరుగుతుంది అందుకే ప్రభుత్వాము ప్రభుత్వ విద్య అధికారులు మేల్కొని కిడ్డీస్ స్కూల్ యజమన్యపై ఫీజుల విచారణ జరిపి అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలని ఆర్ యు యస్ యఫ్ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో నాయకులు రామ్,రాజా, కుమార్, తదితరులు పాల్గొన్నారు

## తిరుమల తిరుపతి దేవస్థానం నందు అన్న ప్రసాద వితరణ కేంద్రాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



తిరుపతి సెప్టెంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి ప్రభుత్వ విప్ సామినేని ఉ దయభాను తిరుమల తిరుపతి దే వస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణ స్వీకా రం చేసిన తర్వాత మొదటిసారిగా దేవస్థానం నందు ఉ న్నటువంటి అన్న ప్రసాద వితరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో భక్తులటోఅన్నప్రసా దాన్ని ఎవరు వృధా చేయకుండా స్వీకరించాలని సూ చించారు. వారికి అందుతున్న సౌకర్యాలు గురించి అ డిగి తెలుసుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌక ర్యం కలగకుండా అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తా మని ఈ సందర్భంగా తెలియజేశారు

## ఘనంగా ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



నందిగామ సెప్టెంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి: ఎమ్మె ల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా పార్టీ కార్య కర్త లు అభిమానులు మధ్య వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగ న్మోహన్రావు పాల్గొని అభిమానుల మధ్య కేకును కోసి సంబరాలు నిర్వహించారు ఈసందర్భంగా కార్య కర్త లు మాట్లాడుతూప్రతి విషయంలో తోడుగా ఉం టూ తమకు అండగా నిలుస్తున్న తమ అభిమాన నా య కుడు మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుక లు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నా రుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులుపాల్గొన్నారు

## మున్సిపల్ వైస్ చైర్మన్ గా పాకాల పాటి కృష్ణ పదవీ బాధ్యతలు



నందిగామ సెప్టెంబర్ 4 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని స్థానిక మున్సిపల్ కార్యాలయలో సాధారణ కౌ న్సిల్ సమావేశం స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగ న్మోహన్ రావు చైర్పర్సన్ మండవ వరలక్ష్మి అధ్య క్షత న నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవ ల కాలంలో మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ మాడుగుల నాగరత్నమ్మ మృతి చెందిన కారణంగా నూతనంగా వైస్ చైర్మన్ గా పాకాల పాటి కృష్ణ అలియాస్ కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారువైస్ చైర్మన్ గా అవకా శం కల్పించిన ఎమ్మెల్యేకి మొండితోక జగన్ మోహన్ రావు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ కి పాకాల పాటి కృష్ణ (కిరణ్)కృతజ్ఞతలు తెలిపారు అనంతరం వైస్ చైర్మన్ గా ఎంపికైనట్లు ధ్రువీకరణ పత్రం ఎమ్మె ల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ప్రత్యేక అధికారి ప్రసన్న లక్ష్మి అందజేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ వరలక్ష్మి, కమిషనర్ డాక్ట ర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఓర్సు ల క్ష్మి, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు పాల్గొన్నారు

## గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి...

### పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలి:సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు





గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి :గోనెగండ్ల మండల కేంద్రమైన గోనెగండ్ల లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో సోమవారం పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను, విద్యుత్ చార్జీల భారాన్ని తగ్గించాలని, త్రాగు సాగు నీటి సమస్యలను పరిష్కరించి, గృహాల పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని, ప్రధానంగా గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. సిపిఎం మండల నాయకులు మారేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉ ద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆనంద్ బాబు, మండల కేంద్ర శాఖ కార్యదర్శులు కరుణాకర్, దండు ఖాజా లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అదుపు లేకుండా ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు 450 రూపాయలు ఉన్న వంట గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం 1200 కు చేరిందని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తగుదునమ్మా అంటూ 200 రూపాయలు వంటగ్యాస్ సిలిండర్ ధర తగ్గించామని డబ్బాలు కొట్టుకుంటుందన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ ఆకాశాన్ని అంటుతున్నాయని, మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామన్న పాలకులు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి ఇప్పటికే 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని విమర్శించారు. ప్రస్తుతం ట్రూ అఫ్ చార్జీలు, సర్చార్జీలు, కస్టమర్ చార్జీలు వంటి పేర్లతో రెట్టింపు భారాన్ని సామాన్య ప్రజలపై వేవడం బాధాకరమన్నారు. దేశంలో మరియు రాష్ట్రంలో యువత ఉ ద్యోగ ,ఉపాధి అవకాశాలు కరువై డిగ్రీ, పీజీ, పీహెచ్డీలు చదివిన యువత కూడా నేడు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి కూలి పనులు చేస్తున్నారన్నారు. గోనెగండ్ల మండలంలో సరైన సమయంలో వర్షాలు రాక మండలంలోని రైతులు సంపూర్ణంగా నష్టపోయారని, గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. మండలంలో గాజులదిన్నె ప్రాజెక్ట ఉన్న గోనెగండ్ల మండలానికి మాత్రం తాగు సాగు నీటి కరువు తప్పడం లేదని, కావున గాజులదిన్నె ప్రాజెక్టు నీటిని మండల ప్రజానీకానికి త్రాగు సాగునీటి కోసం కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో రహదారులు, మురుగు కాలువలను నిర్మించి పెండింగ్ గృహాల బిల్లులను గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలను స్మశాన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు మాదన్న, కాటికాపరు సంఘం నాయకులు మల్లికార్జున రంగన్న, చర్మకారుల సంఘం నాయకులు చెవిటి రంగన్న, నాయకులు జి రంగన్న, నరసింహుడు, దేవన్న, గిడ్డయ్య ,మాణిక్యం, రంగన్న లతోపాటు మరో 15 మంది పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ తో ఎప్పుడు స్టార్ట్ చేస్తాడు ?




యంగ్ టైగర్ ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ? అంటూ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరోపక్క ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో నేషనల్ స్టార్ ప్రభాస్ హీరోగా 'సలార్' సినిమా రాబోతుంది. మరో నెల రోజుల్లో ఈ సినిమాకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రశాంత్ నీల్ బయటకు రాబోతున్నాడు. సో.. అప్పుడైనా ఎన్టీఆర్ తో తాను చేయబోయే సినిమాని ప్రశాంత్ నీల్ స్టార్ట్ చేస్తాడా ?, మరోపక్క వార్ 2 పూర్తి అయ్యాకే.. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కి డేట్స్ ఇస్తాడని టాక్ నడుస్తోంది.మొత్తానికి ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ సినిమా గురించి నిత్యం ఏదొక రూమర్ వినిపిస్తూనే ఉంది. ఆ మధ్య ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన ప్రియాంక చోప్రా నటించబోతుంది అంటూ పుకార్లు షికార్లు చేశాయి. నిజానికి ఈ సినిమాకు సంబంధించి ఇంకా నటీనటుల ఎంపిక జరగలేదు. కాకపోతే.. ప్రశాంత్ నీల్ రాసిన కథలో హీరోయిన్ పాత్ర చాలా కీలకం అని.. అందుకే ఆ పాత్రలో స్టార్ హీరోయిన్నే తీసుకోనున్నాడు. ఇంతకీ, ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్ తో తన సినిమాని ఎప్పుడు స్టార్ట్ చేస్తాడో చూడాలి. అన్నట్టు ఇండియా – పాక్ బోర్డర్ నేపథ్యంలో సాగే అడ్వెంచర్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.

## అప్పుడు మహేష్.. ఇప్పుడు పవన్ ?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో 'గుంటూరు కారం' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమాలో ఇప్పుడు పవన్ కళ్యాణ్ గొంతు వినబడబోతుందని టాక్. గతంలో పవన్ 'జల్సా' సినిమాకి మహేష్ బాబు వాయిస్ ఓవర్ ఇచ్చాడు. ఇప్పుడు మహేష్ సినిమాకు పవన్ వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నాడు. గుంటూరు మిర్చి యాడ్ నేపథ్యంలో ఈ 'గుంటూరు కారం' సినిమా నడుస్తుంది. కథ పరంగా నేపథ్యానికి చాలా ప్రాధాన్యత ఉంది. అందుకే.. పవన్ ఆ నేపథ్యం గురించి చెబుతూ కథలోకి తీసుకువెళ్తే సినిమాకి ప్లస్ అవుతుందని త్రివిక్రమ్ ఫీల్ అయ్యాడట. త్రివిక్రమ్ ప్లాన్ ప్రకారమే పవన్ 'గుంటూరు కారం' సినిమాకు వాయిస్ ఓవర్ ఇవ్వడానికి అంగీకరించాడు అని తెలుస్తోంది. మరి ఈ వార్తలో ఏ మాత్రం నిజం ఉన్నా%ూ% ఫ్యాన్స్ కి పండగే. ఇక ఈ సినిమాలో మీనాక్షి చౌదరిని పూజా హెగ్డే స్థానంలో తీసుకున్న సంగతి తెలిసిందే. మహేష్ బాడీ లాంగ్వేజ్ కి సరిపడే సరికొత్త స్టోరీతో త్రివిక్రమ్ ఈ సినిమా కథని ప్లాన్ చేశాడట. పైగా ఈ సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఒకేసారి రిలీజ్ చేసేందుకు చిత్రబృందం ప్లాన్ చేస్తోంది. హారిక %డ% హాసిని క్రియేషన్స్ భారీ ఎత్తున ఈ సినిమాను నిర్మిస్తోంది. జనవరి 13, 2024న రిలీజ్ ఈ సినిమా కానుంది.

## అఫీషియల్.. సలార్ డేట్‌కి అతను ఫిక్స్





సెప్టెంబరు 28 కోసం తెలుగు వాళ్లే కాక.. ఇండియన్ సినిమా ఫ్యాన్స్ అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. ఆ రోజు రిలీజయ్యే ప్రభాస్ కొత్త సినిమా 'సలార్' బాక్సాఫీస్‌ను షేక్ చేసేస్తుందని.. దేశవ్యాప్తంగా థియేటర్లన్నీ ఆ రోజు జనంతో కళకళలాడిపోతాయని అనుకున్నారు. కానీ తీరా చూస్తే ఆ సినిమా వాయిదా పడిపోయింది. ఇంకా అధికారిక ప్రకటన అయితే రాలేదు కానీ.. ఈ సినిమా ఆ డేట్‌కు రాదన్నది పక్కా. క్రేజీ డేట్ అయిన సెప్టెంబరు 28ను సొంతం చేసుకోవడానికి వేరే చిత్రాలు కర్చీఫ్‌లు వేసేస్తున్నాయి కూడా. ముందుగా కిరణ్ అబ్బవరం సినిమా 'రూల్స్ రంజన్' సెప్టెంబరు 28న రిలీజ్ కానున్న విషయంలో అధికారికంగా రూఢి అయింది. ఈ రోజే ప్రెస్ మీట్ పెట్టి మరీ ఈ విషయాన్ని వెల్లడించారు. సెప్టెంబరు 28న రిలీజ్ అని పేర్కొంటూ పోస్టర్ కూడా వదిలేశారు. 'ఎస్ఆర్ కళ్యాణమండపం' సినిమాతో ప్రామిసింగ్‌గా కనిపించిన కిరణ్.. ఈ మధ్య సరైన సినిమాలు చేయక రేసులో బాగా వెనుకబడిపోయాడు. చివరగా అతణ్నుంచి వచ్చిన 'మీటర్' దారుణమైన ఫలితాన్నందుకోవడంతో కిరణ్ తీవ్ర విమర్శల పాలయ్యాడు. అప్పట్నుంచి సోషల్ మీడియాకు బాగా టార్గెట్ అవుతున్నాడు. 'రూల్స్ రంజన్' విషయంలోనూ ట్రోలింగ్ తప్పట్లేదు. 'సలార్' రావాల్సిన డేట్‌కు 'రూల్స్ రంజన్'తో సర్దుకుపోవాల్సి వస్తోందని ఆ సినిమా మీద కౌంటర్లు వేస్తున్నారు జనాలు. ఈ చిత్రాన్ని సీనియర్ నిర్మాత ఎ.ఎం.రత్నం నిర్మించగా.. ఆయన పెద్ద కొడుకు జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేశాడు. అతను 'నీ మనసు నాకు తెలుసు', 'ఆక్సిజన్' లాంటి ఫ్లాప్ మూవీస్ తీశాడు. చాలా గ్యాప్ తర్వాత అతను తీసిన 'రూల్స్ రంజన్' ఎలాంటి ఫలితాన్నిస్తుందో చూడాలి. డీజే టిల్లు, బెదురులంక చిత్రాలతో మెప్పించిన నేహా శెట్టి ఇందులో కథానాయికగా నటించడం ప్లస్ పాయింట్. ఆమె చాలా సెక్సీగా కనిపించిన 'సమ్మోహనుడా' పాట యువ ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. మరి నేహా లక్ ఫ్యాక్టర్ కలిసొచ్చి ఈ సినిమా ప్రేక్షకులను మెప్పిస్తుందేమో చూడాలి.

## సామ్ అదొక్కటి చేస్తే చాలు..




ఇండస్ట్రీలో ఏ హీరోయిన్ అయినా సరే.. ఎంత టాలెంట్ ఉన్నా కావాల్సింది ముందు గ్లామరే. అది ఉన్నంత కాలం ఏదో ఒకటి చేసి కెరీర్ లో సాఫీగా ముందుకెళ్లిపోవచ్చు. అదే అందంగా పరంగా వాషౌట్ అయ్యారా.. కెరీర్ కు బై చెప్పాల్సిందే. లేదంటే అడపాదడపా పాత్రలతో సరిపెట్టుకోవాలి. ఇప్పుడు మ్యాటర్ ఏంటంటే సమంత కోసమే ఇది మాట్లాడాల్సి వచ్చింది. రీసెంట్ గా ఖుషీ సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చి.. సక్సెస్ ను ఖాతాలో వేసుకుంది. హీరో విజయ్ దేవరకొండకు కూడా మంచి కమ్ బ్యాక్ దక్కింది. ఇప్పుడు ఈ సినిమా రిజల్ట్ తో ఫుల్ హ్యాపీ అయ్యారు. అయితే విజయ్ యంగ్ హీరో కాబట్టి అతనికి ఎటువంటి ఢోకా లేదు. వరుసగా సినిమాలు చేస్తూ ముందుకెళ్లిపోతాడు. కానీ సమంత పరిస్థితి అలా కాదు. ఆమె లుక్స్? సినిమా సినిమాకు ఛేంజ్ అవుతూ వస్తున్నాయి. వాస్తవానికి గుణశేఖర్ శాకుంతల సినిమా సమయంలో ఆమె గెటప్, లుక్స్ కు కాస్త నెగిటివ్ రిమార్క్ లు పడ్డాయి. ఆరోగ్య సమస్యల కారణంగా ఆమె ముఖంలో మార్పులు కనిపించాయి. పబ్లిక్ అప్పీరియన్స్ ఇచ్చేటప్పుడు కూడా ఆమెలో మార్పులను గమనించారు అభిమానులు. అసలే చిత్రసీమలో యంగ్ హీరోయిన్స్ కు కొదవ లేదు. మరి ఇలాంటి నిలదొక్కుకోవాలంటే.. టాలెంట్ తో పాటు గ్లామర్ ఎంతో ముఖ్యం. అందుకే సమంత ముందు జాగ్రత్తగా సినిమాల నుంచి కాస్త బ్రేక్ తీసుకుంటూ ట్రీట్ మెంట్ కు రెడీ అయిపోయింది. దీంతో ఫ్యాన్స్ ఇక సమంత రిటైర్ అయ్యే పరిస్థితులు దగ్గరపడ్డాయనే అనుకున్నారు. చాలా మంది ఫీలయ్యారు కూడా. ఇలాంటి సమయంలో ఖుషీ సినిమాతో వచ్చిన సమంత.. కథ పరంగానే కాకుండా తన లుక్స్ పరంగా కూడా ఆకట్టుకుంది. గ్లామర్ గా, కాస్త వయసు తక్కువగానే ఉన్న అమ్మాయిగా కనిపించి పర్వాలేదనిపించింది. విజయ్ పక్కన బాగానే సెట్ అయిపోయింది. వీరిద్దరి మధ్య రొమాంటిక్-లవ్ కెమిస్ట్రీ బాగుందని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సమంతకు ఎలాగో నటన విషయంలో చెప్పనక్కర్లేదు. ఆమె ఎప్పుడూ టాపే. కాబట్టి గ్లామర్ లుక్ ను జాగ్రత్తగా ఇలానే ఇంకాస్త మెయిన్ టెయిన్ చేయగలిగితే.. సినిమా అవకాశాలు రావాల్సిన దాని కన్నా ఇంకా ఎక్కువ వచ్చే అవకాశముంటుంది. కాబట్టి సమంత వీలైనంత కోలుకుని.. త్వరగా తన బ్రేక్ నుంచి బయటకు వచ్చి ఫుల్ యాక్టివ్ అయితే చాలు.. సమంత కెరీర్ మరింత ఊపందుకున్నట్టే.. చూడాలి మరి ఆమెకు ఎలాంటి సినిమా అవకాశాలు వస్తాయో..

## 'బాబాయ్ అబ్బాయ్' తర్వాత మళ్లీ ఇప్పుడే



సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి మరోసారి తన కామెడీ మార్క్ చూపింబోతున్నాడట. ఆయన బాలయ్య బాబుతో భగవంత్ కేసరి సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా యాక్షన్ జోనర్ లో నడిచే కథ అయినప్పటికీ.. కామెడీ మాత్రం హిలేరియస్ గా ఉంటుందట. బాలయ్య కామెడీ టైమింగ్ కూడా చాలా బాగుంటుందట. బాబాయ్ అబ్బాయ్ సినిమా తరవాత.. బాలయ్య మళ్లీ ఆ రేంజ్ కామెడీ సినిమా చేయలేదు. పైగా మరీ సీరియస్ రోల్సే చేస్తున్నాడు. బాలయ్య వెండి తెరపై జోవియల్ గా కనిపించి చాలాకాలమైంది.అందుకే బాలయ్య కూడా భగవంత్ కేసరి సినిమాపై ప్రత్యేకమైన ఇష్టాన్ని చూపిస్తున్నాడు. బాలయ్య పాత్ర తాలూకు ఆలోచనలు, యాక్టివిటీస్ చాలా సరదాగా సాగుతాయట. అలాగే ఈ సినిమాలో ఫాదర్ – కూతురు మధ్య ఓ ఎమోషనల్ ట్రాక్ కూడా ఫుల్ ఎంటర్ టైన్ గా ఉంటుందని తెలుస్తోంది. మొత్తానికి అనిల్ రావిపూడి – బాలయ్య కలయికలో సినిమా అనగానే ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమాలో శ్రీలీల బాలయ్య బాబుకి కూతురిగా నటిస్తోంది

## 'హరిహరవీరమల్లు'పై నిర్మాత క్లారిటీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రీఎంట్రీ తర్వాత లైన్లో పెట్టిన సినిమాల్లో అత్యంత ఆసక్తి రేకెత్తించిన చిత్రాల్లో 'హరిహర వీరమల్లు' ఒకటి. ఈ చిత్రం మొదలై మూడేళ్లు కావస్తోంది. కానీ దీని తర్వాత మొదలైన 'భీమ్లా నాయక్', 'బ్రో' సినిమాలు రిలీజైపోయాయి. 'ఓజీ' సినిమా పూర్తి కావస్తోంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' సైతం సగం దాకా షూటింగ్ జరుపుకుంది. కానీ 'హరిహర వీరమల్లు' సంగతే ఎటూ తేలకుండా ఉంది. ఈ సినిమా షూటింగ్ స్టేటస్ ఏంటో.. రిలీజ్ ఎప్పుడుంటుందో అస్సలు సమాచారం లేదు. ఇటీవల పవన్ పుట్టిన రోజుకు ఒక పోస్టర్ రిలీజ్ చేయడంతో మళ్లీ ఆ సినిమా గురించి కొంత చర్చ జరిగింది. మరి సినిమా పరిస్థితి ఏంటో మేకర్స్ నుంచి తెలుసుకోవాలని పవన్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. తన నిర్మాణంలో తెరకెక్కిన 'రూల్స్ రంజన్'కు సంబంధించిన ఒక ప్రెస్ మీట్లో ఎ.ఎం.రత్నం ఈ విషయమై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. 'రూల్స్ రంజన్' ప్రెస్ మీట్లో ముందు ఈ సినిమా గురించే మాట్లాడి.. మీడియా ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి ఇష్టపడకుండా స్టేజ్ దిగి వెళ్లి పోయిన రత్నం.. ఆ తర్వాత వెనక్కి రావడం విశేషం. అలా వచ్చాక 'హరిహర వీరమల్లు' పరిస్థితేంటని అడగ్గా.. "ఆ సినిమా పీరియడ్ ఫిలిం. చాలా పెద్ద సినిమా. మీకు తెలుసు. కళ్యాణ్ గారు పాలిటిక్స్‌లో ఉన్నారు. ఒకేసారి ఆయన అన్ని డేట్లు ఇచ్చినా సినిమా చేయలేం. అన్ని సెట్లు వేయాలి. మామూలుగా రెగ్యులర్‌గా తీసే సినిమా కాదు. గ్రాఫిక్ వర్క్ చాలా చేయాలి. చాలా పని ఉంటుంది. నేను చెప్పక్కర్లేదు. ఆయనే చెప్పారు.. నేను సినిమాలకు పని చేయాలి. ఆ డబ్బులు తీసుకెళ్లి రాజకీయాలకు ఖర్చు పెట్టాలి అని. అందుకే కొన్ని రీమేక్స్, తక్కువ రోజుల్లో అయిపోయే సినిమాలు ఆయన సమాంతరంగా చేస్తున్నారు. ఈ ఏడాది చివర్లోపు మా సినిమాను పూర్తి చేస్తాం. ఎన్నికలకంటే ముందే రిలీజ్ కూడా చేస్తాం" అని రత్నం ధీమా వ్యక్తం చేశారు.




Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State.
Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197